


## ఘోష్ కమిషన్ నివేదికతో

# దెబ్బతిన్న సిడిఓ ప్రతిష్ఠ



- పూర్తి స్థాయిలో సంస్కరణలు చేపట్టాలి
- ఆధునిక పరిజ్ఞానాన్ని అమలులోకి తేవాలి
- టైం బౌండ్‌తో ప్రాజెక్ట్‌ల డిజైన్లు
- నీటిపారుదల శాఖలో ఉద్యోగాల భర్తీ
- డిజైన్ విభాగంలో పనిచేసే వారికి పదోన్నతులు
- ఎలక్ట్రో మెకానికల్ ఇంజినీరింగ్ ప్రాముఖ్యత పెరుగుతుంది
- అందుకనుగుణంగా ఇంజినీరింగ్ నిపుణులను నియమించుకోవాలి
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 12 :** నీటిపారుదల శాఖా సెంట్రల్ డిజైన్ విభాగం పటిష్ఠతకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మెడిగడ్డ ఉదంతంలో జాతీయ భద్రత సంస్థ తో పాటు జస్టిస్ ఘోష్ కమిషన్ చేసిన వ్యాఖ్యలతో సి.డి.ఓ ప్రతిష్ట దెబ్బతిన్నదని ఆయన వ్యాఖ్యానించారు. అటువంటి వ్యాఖ్యాలపై సి.డి.ఓ పునఃసమీక్షించుకుని సంస్కరణలు

# పట్టపగలే గర్జించిన పిస్తోళ్లు!

- చందానగర్ ఖజానా జెవెలర్స్ లో భారీ దోపిడీ
- డిప్యూటీ మేనేజర్ పై కాల్పులు జరిపిన బందిపోట్లు
- 10 నిమిషాల్లోనే 10 కిలోల వెండి దోచుకున్న దొంగలు
- 3 బైక్‌లపై వచ్చిన ఆరుగురు దుండగులు
- ముమ్మరంగా గాలిస్తున్న సైబరాబాద్ పోలీసులు




**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, ఆగస్టు 12:** సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలో పట్టపగలే పిస్తోళ్లు గర్జించాయి. ఖజానా జెవెలర్స్ షోరూంలో బందిపోటు దొంగల ముఠా చొరబడి భారీగా దోచుకున్నారు. డిప్యూటీ మేనేజర్, సీసీటీవీ కెమెరాలపై తుపాకులతో కాల్పుల మోత మోగించారు. ఆరుగురు సాయుధ బందిపోట్లు కేవలం 10 నిమిషాల్లోనే దాదాపు 10 కిలోల వెండిని మూటగట్టుకుని ఉడాయించారు. సైబరాబాద్ పోలీస్ కమీషనర్ అవినాష్ మహంతి, డీసీపీ డాక్టర్ వినీత్, అడిషనల్ డీసీపీ ఉదయ్ కుమార్ రెడ్డి, సైబరాబాద్ క్రైమ్, ఎస్ఓటి, ఎస్బీ విభాగాల పోలీస్ అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. సినీ ఫక్కీలో జరిగిన ఈ దోపిడీకి సంబంధించిన పూర్తి వివరాలిలా ఉన్నాయి. ముంబాయి జాతీయ రహదారి 65పై చందానగర్ లోని గంగారం వద్ద ఇన్ఫినిటీ మాల్, కెఎల్ఎం మాల్ మధ్యలో ఉన్న ఖజానా జెవెల్లర్స్ షోరూమ్ మంగళవారం యధావిధిగా తెరిచారు. ఉదయం 10:35 గంటలకు దర్జాగా ఆరుగురు దొంగలు చొరబడి లాకర్ కీస్ ఇవ్వమని తుపాకీతో బెదిరించారు. సిబ్బంది నిరాకరించడంతో డిప్యూటీ మేనేజర్ సతీష్ కుమార్ పై కాల్పులు జరపడంతో తొడకు బుల్లెట్ దిగింది. తమను గుర్తించకుండా ఉండేందుకు ఎదురుగా ఉన్న సీసీటీవీ కెమెరాలపై కూడా ఫైరింగ్ చేసి ధ్వంసం చేశారు. గోల్డ్ లాకర్ కీస్ ఉన్న మేనేజర్ లోపల లేకపోవడంతో సిల్వర్ లాకర్ కీస్ లాక్కున్నారు. తమ వెంట తెచ్చుకున్న బ్యాగుల్లో కేవలం 10 నిమిషాల్లోనే దాదాపు 10 కిలోల వెండి వస్తువులు, ఆభరణాలను నింపుకొని పారిపోయారు. రెండు ద్విచక్ర వాహనాలపై

నవభూమి

హైదరాబాద్

13 ఆగస్టు,2025 బుధవారం | పేజీలు:14

www.epaper.navabhoomi.in



# అందర్నీ అలెర్ట్ చేయాలి

## వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులతో సీఎం

- రాబోయే 72 గంటలు అందరూ అప్రమత్తంగా ఉండాలి
- లోతట్టు ప్రాంతాలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలి
- ఎక్కడ ఏం జరిగినా సమాచారం కంట్రోల్ రూంకు చేరేలా చూడాలి
- ముంపు ప్రాంతాల్లో ప్రజలను సురక్షితప్రాంతాలకు తరలించాలి





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 12 :** అకస్మిక వరదలు సంభవించినపుడు ఎయిర్ లిఫ్టింగ్ చేసేందుకు అవసరమైన హెలికాప్టర్స్ ఉండేలా చూసుకోవాలి ఎన్డీ ఆరెఫ్ సిబ్బందితో ఎప్పటికప్పుడు సమన్వయం చేసు కోవాలి విద్యుత్ కు సంబంధించి అత్యవసర సమయాల్లో ఉపయోగించుకునేందుకు వీలుగా మొబైల్ ట్రాన్స్ఫర్స్ అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి హైదరాబాద్‌లో వరదలపై హైడ్రా అప్రమత్తంగా వ్యవహరించాలి 24 గంటలు అందుబాటులో ఉండాలి అత్యవసర సమయాల్లో ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలి స్కూల్స్, కాలేజీలు, ఐటీ సెక్టార్ ఉద్యోగులకు సంబంధించి సంబంధిత శాఖల అధికారులు తగిన నిర్ణయం తీసుకోవాలి భారీ వర్షాల సమయంలో బయటకు రాకుండా ఉండేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలి.

**వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

రాబోయె 72 గంటలు అందరూ అప్రమత్తంగా ఉండాలి లోతట్టు ప్రాంతాలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలి ఎక్కడ ఏం జరిగినా సమాచారం కంట్రోల్ రూంకు చేరేలా చూడాలి ముంపు ప్రాంతాల్లో ప్రజలను సురక్షితప్రాంతాలకు తరలించాలి ఎక్కడా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగడానికి వెళ్లేదు సహాయక చర్యలకు అవసరమైన నిధులు అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది విద్యుత్ శాఖ అధికారులు ఎక్కడికక్కడ అప్రమత్తంగా ఉండాలి మొబైల్ ట్రాన్స్ఫార్మర్‌లు, జనరేటర్లు సిద్ధంగా ఉంచుకోవాలి డ్రైనేజ్ వ్యవస్థను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి అత్యధిక వర్షాలు పడే ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రజలను అప్రమత్తం చేయాలి గతంలో ఖమ్మంలో 2 గంటల్లో 42 సెం.మీ వర్షం పడింది అలాంటి పరిస్థితులను కూడా ఎదుర్కొనేం దుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలి ఉద్యోగులు, సిబ్బంది సెలవులు రద్దు చేసి 24 గంటలు అందు బాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి హైదరాబాద్‌లో ప్రమాద స్థాయికి నీరు చేరిన చోట ప్రజలు వెళ్లకుండా పోలీసు సిబ్బంది అలెర్ట్ చేయాలి వర్షాల నేపథ్యంలో మూడు కమిషనరేట్ లలో ట్రాఫిక్ నియంత్రణకు లా అండ్ ఆర్డర్ పోలీసుల సహకారం తీసుకోవాలి వర్షాలు, వరదల పరిస్థితిపై ఎప్పటికప్పుడు ఎఫ్ఎం రేడియోలలో అలర్ట్ చేయాలి మన వ్యవస్థలో 24 గంటల్లో 2 సీఎం.మీ వర్షం ను దృష్టిలో ఉంచుకొని పట్టణాలు నిర్మాణం అయ్యాయి క్లౌడ్ బరస్ట్ సమయాల్లో పరిస్థితులను ఎదుర్కొనేలా సన్నద్ధం కావాలి పరిస్థితులను బట్టి స్కూళు ,, కాలేజీలకు సెలవులు ప్రకటించాలి ఐటీ ఉద్యోగులు వర్క్ ఫ్రం హోమ్‌చేసేలా చర్యలు తీసుకోవాలి సాధ్యమైనంత వరకు రోడ్లపై ట్రాఫిక్ తక్కువగా ఉండేలా చూడాలి అత్యవసర టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయాలి మీడియా తప్పుడు వార్తలతో భయానక వాతావరణం సృష్టించే ప్రయత్నం చేయెుద్దు సమాచార శాఖ మీడియాకు సరైన సమాచారం అందించేలా చర్యలు తీసుకోవాలి రాబోయే 72 గంటలు అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండి సమన్వయంతో పనిచేయాలి

# ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## స్వాతంత్య్రం కోసం పోరాడిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ : పుట్ట లక్ష్మణ్



**మేడిపల్లి, నవభూమి, ఆగస్టు 12** బోడుప్పల్లో ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ హాజరై శ్వేతారుణ పతాకావిష్కరణ చేసి ప్రసంగించారు. దేశ స్వాతంత్ర్యమే లక్ష్యంగా ఏర్పాటైన మొట్టమొదటి విద్యార్థి సంఘం. ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో 1936 ఆగస్టు12న అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆవిర్భవించింది. పోరాటాలు, త్యాగాలే ధ్యేయంగా ఏర్పాటైన విద్యార్థి సంఘం స్వాతంత్ర్యానంతరం ప్రభుత్వ విద్యా పరిరక్షణకై, శాస్త్రీయ విద్య, కామన్ విద్యావిధానం అమలుపై నిరంతరం పోరాటాలు సాగిస్తూ 90 సంవత్సరాలుగా విద్యార్థుల శ్రేయస్సు కోసం అశేష త్యాగాలు చేసింది. ఉద్యమాలే ఊపిరిగా పోరాటాలే ప్రాణంగా, విద్యారంగ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, చదువుతూ పోరాడుతాం చదువుకై పోరాడుతాం అంటూ, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో, విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని వీరోచిత పోరాటం, ఓటుహక్కు ఉద్యమం, మలిదశ తెలంగాణ పోరాటం, హాస్టళ్ల సమస్యలపై, విద్య వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న పాలకులపై అలుపెరుగని సమరశీల పోరాటాలు చేసి దేశంలో ఎన్నో విజయాలు సాధించిందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎండీ అన్వర్, ఉపాధ్యక్షులు హరీష్, మహేష్, ఆదిత్య, శివ, సాయి, అరవింద్, చిన్న, దుర్గ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి రాఖీ కట్టిన మచ్చ బొల్లారం డివిజన్ మహిళా రిసోర్స్ పర్సన్స్



**అల్వాల్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 12:** మచ్చ బొల్లారం డివిజన్ కి చెందిన రిసోర్స్ పర్సన్ ఆర్పిలు రాఖీ పండుగ ను పురస్కరించుకొని మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కి రాఖీలు కట్టిన రిసోర్స్ పర్సన్ ఆర్.పి , మహిళలు పాల్గొన్నారు. బోయిన్పల్లి లోని మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ని కలిసి రాఖీ పౌర్ణమి సందర్భంగా రాఖీలు కట్టారు

# అనిశెట్టి రజిత మృతికి సంతాపం



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 12 :** ప్రముఖ స్త్రీవాద రచయిత్రి, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన అనిశెట్టి రజిత మృతి పట్ల బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర సంతాపం తెలిపారు. పీడిత,తాడిత వర్గాల ప్రజల న్యాయమైన హక్కుల సాధనకు తన రచనలు,కవితల ద్వారా కృషి చేసిన రజిత మృతి తెలంగాణ సమాజానికి తీరనిలోటు అని ఎంపీ రవిచంద్ర తన సంతాప సందేశంలో పేర్కొన్నారు.ఆమె మృతితో శోకతప్తులైన బంధుమిత్రులు, శ్రేయోభిలాషులకు ఎంపీ రవిచంద్ర తన ప్రగాఢ సానుభూతి తెలిపారు,రజిత పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

# మా ఇంటిని కూల్చిన స్థలంలో నిర్మించిన రాజీవ్ గృహ కల్పలో ఇళ్ళు కేటాయించండి

## ■ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్‌ను ఆశ్రయించిన బాధితురాలు వెంకటమ్మ





**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 12:** తమ ఇళ్ళును కూలగొట్టిన స్థలంలో నిర్మించిన రాజీవ్ గృహకల్ప లో నాకు ఇళ్ళు కేటాయించాలని సికింద్రాబాద్ హమాలి బస్తికి చెందిన దళిత మహిళ వెంకటమ్మ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ ను ఆశ్రయించింది.మంగళవారం నాడు బాధితురాలు వెంకటమ్మ డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ అధ్వర్యంలో మంగళవారం డాక్టర్ బి.అర్.అంబేద్కర్ సచివాలయం లో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీ నివాస్ రెడ్డి చాంబర్ లో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ను కలిసి వినతిపత్రం సమర్పించారు. చైర్మన్ వెంటనే స్పందించి హైదరాబాదు జిల్లా కలెక్టర్ కు ఇళ్ళు కేటాయించాలని రాత పూర్వకంగా ఆదేశాలు జారి చెస్తానని హమి ఇచ్చారు. అదె విధంగా ప్రజాభవన్ లో నిర్వహించిన ప్రజా వాణిలో ప్రజావాణి ఒఎస్డి దివ్వ దేవరాజన్ కు వినతిపత్రం సమర్పించగా ఆమె స్పందించి సికింద్రాబాద్ ఆర్డిఓ సాయి కుమార్ తో పొన్ మాట్లాడి ఇళ్ళు కేటాయించాలని కొరారు. ఈ సందర్భంగా వెంకటమ్మ మాట్లాడుతూ సికింద్రాబాద్ హమలిబస్తిలో నా ఇళ్ళును కూల్చివేసి అ స్థలం లో రాజీ వ్ గృహా కల్ప పథకం కింద ఇండ్లను నిర్మించారని తెలిపారు. నా ఇళ్ళు కూల్చివేత సమయంలో నాకు రాజీ వ్ గృహ కల్ప ఇళ్ళు ను ఇస్తామని అధికారులు హమి ఇచ్చి ప్రస్తుతం ప్రకటించిన ఇండ్ల కేటాయించిన లిస్ట్ లో నా పేరు లేదని ఆవెదన వ్యక్తం చేశారు. నా కు హమలిబస్తి రాజివ్ గృహ కల్ప పథకం ఇండ్ల లో నాకు ఇళ్ళు కేటాయించాలని కోరారు.

# అట్టహాసంగా జేఎన్టీయూహెచ్ విద్యార్థి నాయకుడు ఎరవెల్లి జగన్ జన్మదిన వేడుకలు





**కూకట్ పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 12:** జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం (జేఎన్టీయూహెచ్) ప్రాంగణంలో విద్యార్థి నాయకుడు, డిప్లొమా స్టూడెంట్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, జేఎన్టీయూహెచ్ స్టూడెంట్ జేఏసీ చైర్మన్ ఎరవెల్లి జగన్ జన్మదిన వేడుకలు మంగళవారం అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు రాందేవ్ ఆసుపత్రి సీఈఓ డాక్టర్ యోబు, తెలంగాణ జర్నలిస్టులు, వివిధ విద్యార్థి సంఘాల నాయకులు హాజరయ్యారు. విద్యార్థి నాయకుడు జగన్‌ను పీపుల్స్ న్యూస్ దినపత్రిక ఎండీ కే.శ్రావణ్ కుమార్ గజమాలతో సత్కరించారు. అనంతరం శ్రావణ్ మాట్లాడుతూ.. విద్యార్థుల సమస్యల పరిష్కారంలో జగన్ చూపుతున్న చొరవ ప్రశంసనీయం అని పేర్కొన్నారు. డాక్టర్ యోబు మాట్లాడుతూ...చిన్నప్పటి నుంచే ఎన్నో కష్టాలను ఎదుర్కొని, అణచివేతల నుంచి ముందుకు వచ్చిన జగన్ రాబోయే రోజుల్లో యువతకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ నాయకులు, కుత్బుల్లాపూర్, కూకట్పల్లి నియోజకవర్గ ప్రతినిధులు, శ్రావణ్, శేషరెడ్డి అన్న, కరణ్ సింగ్, ప్రశాంత్, సూర్య ఉదయం చీఫ్ ఎడిటర్ బాషా షేక్, లక్ష్మణ్ ప్రసాద్, నవీన్ రెడ్డి, న్యూస్ సాగర్ రెడ్డి, హరి, రామ్, జేఎన్టీయూహెచ్ విద్యార్థి నాయకులు జవ్వాజి దిలీప్, అశోక్ గౌడ్, తేజ, భానుప్రకాష్, రాహుల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. జన్మదినాన్ని పురస్కరించుకొని జగన్ అభిమానులు పలు ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి పేదలకు ఆహారం అందించారు. రాజన్న సిరిసిల్ల, కరీంనగర్ జిల్లాల్లో విద్యార్థులు మొక్కలు నాటి శుభాకాంక్షలు తెలియజేశారు. వివిధ జిల్లాల్లో డిప్లొమా స్టూడెంట్స్ ఫెడరేషన్ మరియు స్టూడెంట్ జేఏసీ నాయకులు, అభిమానులు కేక్ కోసి, మిఠాయిలుపంచి వేడుకలు జరుపుకున్నారు

# కాలుష్యకారక పరిశ్రమల తరలింపును వేగవంతం చేయండి

## ■ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు





**హైదరాబాద్, ఆగస్టు 12( నవభూమి ):** కాలుష్య కారక పరిశ్రమలను హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు వెలుపలకు తరలించే ప్రక్రియను వేగవంతం చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఆదాయ వనరుల సమీకరణ సమావేశం క్యాబినెట్ సబ్ కమిటీ సభ్యులైన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి డిప్యూటీ సీఎం సమావేశం నిర్వహించారు. కమర్షియల్ టాక్స్, మైనింగ్ శాఖల్లో ఆదాయ ఆర్జనలో మెరుగైన పనితీరు ప్రదర్శించిన అధికారులను క్యాబినెట్ సబ్ కమిటీ సభ్యులు అభినందించారు. సమావేశంలో రాజీవ్ స్వగృహ, హౌసింగ్ బోర్డు శాఖలో ప్రభుత్వ ప్రతిపాదనలు ప్రగతిపై సమీక్ష నిర్వహించారు. సమావేశంలో ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఆర్ అండ్ బి స్పెషల్ సెక్రటరీ వికాస్ రాజ్, కమర్షియల్ టాక్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ రిజ్వీ, ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ కుమార్, రెవెన్యూ సీసీఎల్ఏ సెక్రటరీ లోకేష్ కుమార్, ఎక్సైజ్ శాఖ కమిషనర్ హరి కిరణ్, హౌసింగ్ వైస్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతం తదితరులు పాల్గొన్నారు.

# అల్వాల్‌లోని రాజు వీకర్ సెక్షన్ కాలనీ సమస్యల పరిష్కరించాలి



**అల్వాల్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 12:** అల్వాల్ డివిజన్ పరిధిలోని రాజీవ్ వీకర్ సెక్షన్ బస్తీలో సమస్యలు పరిష్కరించాలని మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డిని అభ్యర్థించారు. మంగళవారం మల్కాజ్గిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, మల్కాజ్గిరి నియోజకవర్గం వెంకటాపూర్ డివిజన్‌కు చెందిన రాజీవ్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసారు. రాజీవ్ నగర్ కాలనీలో నెలకొన్న డ్రైనేజీ సమస్యకు బాక్స్ డ్రైనేజ్ నిర్మించాలని ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఎమ్మెల్యే గారు సానుకూలంగా స్పందించి, వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ నగర్ కాలనీ వాసులు, శివశంకర్ , సత్యనారాయణ, సాయిబాబా, మహేందర్, చంద్రశేఖర్, బిఆర్ఎస్ నాయకులు సురేష్ తదితరులు పాల్గొన్నారు

# ఢిల్లీలోని కానిస్టిట్యూషన్ క్లబ్ ఎన్నికలలో ఓటు వేసిన ఎంపీ వద్దిరాజు






**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 12 :** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కానిస్టిట్యూషన్ క్లబ్ పాలక మండలికి మంగళవారం జరిగిన ఎన్నికలలో పాల్గొని తన ఓటు వేశారు. దేశ రాజధాని న్యూఢిల్లీలో నెలకొన్న ఈ ప్రతిష్ఠాత్మక "కానిస్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియా"లో పార్లమెంట్ సభ్యులతో పాటు మాజీ ఎంపీలు కూడా సభ్యులుగా కొనసాగుతారు. ఈ క్లబ్ పాలక మండలిని ఎన్నుకునేందుకు గాను మంగళవారం నిర్వహించిన పోలింగ్ లో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీలు బడుగుల లింగయ్య యాదవ్, బాల్క సుమన్ తదితరులతో కలిసి పాల్గొని ఓటు హక్కు వినియోగించుకున్నారు.

# లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు అందచేసిన బండి రమేష్

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 12:** కూకట్పల్లి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల లబ్ధిదారులకు మొత్తం 2,32,500 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమం కూకట్పల్లి హేమదుర్గభవన్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగింది. టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో, ఫతేనగర్‌కు చెందిన పొద్దుటూరి నాగమణికి రూ.65,000, మూసాపేట్‌కు చెందిన టి.కే.రాజాకు రూ.60,000, బాలనగర్‌కు చెందిన గుంపు వాసుదేవరావుకు రూ. 60,000, బాలనగర్‌కు చెందిన జుబేదా బేగానికి రూ. 47,500 ల చెక్కులను ఆయన చేతుల మీదుగా అందచేశారు. లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బండి రమేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, గోపాల్ చౌదరి, కర్కే నాగరాజ్, సలీం, సోను, శ్రీనివాస్, రాజశేఖర్ పాల్గొన్నారు.



# క్రీడలకు పెద్దపీట వేసిన కేసీఆర్

**ఎంపీ వద్దిరాజు రాజ్యసభలో ప్రసంగం**



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 12 :** క్రీడలు,క్రీడాకారులకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు తన పదేళ్ల పాలనలో తగు ప్రాధాన్యతనిచ్చి ప్రోత్సహించారని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు. కేసీఆర్ ప్రోత్సాహంతో బాడ్మింటన్ లో గోపీచంద్, టెన్నిస్ లో సానియా మీర్జా, బాక్సింగ్ లో నిఖత్ జరీనా, క్రికెట్ లో సిరాజ్, తన సొంత జిల్లా మహబూబాబాద్ కు చెందిన సాధుల మేఘన షూటింగ్ లో, ఆకుల శ్రీజ తదితరులు అంతర్జాతీయ వేదికలపై తమ ప్రతిభాపాటాలు చాటి చెప్పారని, బాగా రాణిస్తున్నారని ఎంపీ రవిచంద్ర వివరించారు. క్రీడల నిర్వహణలో లోపాలు, అంతర్గత అధికార పోరు తగ్గించి క్రీడాకారులను ప్రోత్సహించేందుకు గాను జాతీయ క్రీడా పాలన బిల్లు %-% 2025, ఉత్ప్రేరకాల నిరోధక బిల్లు -2025లను యువజన, క్రీడల శాఖ మంత్రి మన్సూఖ్ మాండవీయ మంగళవారం రాజ్యసభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లులపై జరిగిన చర్చ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, క్రీడలను రోజువారీ జీవితంలో భాగం చేయడం, స్టార్టప్‌లను ప్రోత్సహించడం, గ్రామీణ ప్రాంతాలు, మహిళలు, ఆర్థికంగా బలహీన వర్గాల నుండి భాగస్వామ్యాన్ని మరింత పెంచేందుకు దోహదపడే ఈ బిల్లులకు తమ పార్టీ సంపూర్ణ మద్దతునిస్తుందన్నారు. తమ నాయకులు కేసీఆర్ 400కోట్లు కేటాయించి 33 జిల్లా కేంద్రాలు, 36 అసెంబ్లీ నియోజకవర్గాలలో స్టేడియంలు నిర్మించడం జరిగిందన్నారు. అయితే, కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది వార్షిక బడ్జెట్ లో 2161 కోట్లు కేటాయించగా, ఇందులో తెలంగాణకు కేవలం 17 కోట్లు మాత్రమే ఇవ్వడం విచారకరమన్నారు. క్రీడల్లో పారదర్శకత, న్యాయం, ప్రతిభ ప్రధానంగా నిలిచే భవిష్యత్తును నిర్మించడానికి జాతీయ క్రీడల పాలన బిల్లు - 2025 సమయోచితమైన చట్టం అని ఆయన పేర్కొన్నారు. ఈ బిల్లుల వల్ల దేశంలో క్రీడలు, క్రీడాకారులకు మరింత ప్రాధాన్యత పెరుగుతుందన్న ఆశాభావాన్ని ఎంపీ రవిచంద్ర వ్యక్తం చేశారు. ఈ బిల్లుతో జాతీయ ఒలింపిక్, పారా ఒలింపిక్ కమిటీలు, జాతీయ, ప్రాంతీయ క్రీడల సమాఖ్యలు ఏర్పాటు చేస్తూ, వాటికి గుర్తింపునివ్వడం, పర్యవేక్షించడం, అవసరమైతే గుర్తింపును రద్దు చేయడం, నిలిపివేయడం వంటి అధికారాలు సంక్రమిస్తాయని ఎంపీ వద్దిరాజు తెలిపారు. అలాగే, అన్ని క్రీడా సంస్థల్లో స్వేచ్ఛా, నిష్పక్షపాత ఎన్నికలు జరగడం కోసం జాతీయ క్రీడల ఎన్నికల ప్యానెల్ ఏర్పాటవుతుందని, ఈ సంస్థలు కఠినమైన నియమావళి పాటించే విధంగా పర్యవేక్షణ ఉంటుందన్నారు. దీని వల్ల అనవసర జోక్యం తగ్గి, అంతర్గత వ్యవస్థ మెరుగై, క్రీడా పరిపాలన ప్రతిష్ఠ కాపాడబడుతుందని ఎంపీ రవిచంద్ర చెప్పారు. క్రీడాకారుల రక్షణ, సంక్షేమానికి ఈ బిల్లులో ప్రాధాన్యత కల్పించడం అభినందనీయమన్నారు. మహిళలు, చిన్నారుల భద్రత కోసం "సేఫ్ స్పోర్ట్స్ పాలసీ తో క్రీడాకారులు తమ ప్రదర్శనపై దృష్టి పెట్టడానికి అవకాశం ఉంటుందని, వారి హక్కులు, గౌరవం కాపాడబడతాయన్నారు. ఈ బిల్లులో అత్యంత ప్రగతిశీల అంశం జాతీయ క్రీడల ట్రైబ్యునల్ ఏర్పాటు, ఇది మాజీ సుప్రీంకోర్టు లేదా హైకోర్టు న్యాయమూర్తి ఆధ్వర్యంలో క్రీడలకు సంబంధించిన వివాదాలను పరిష్కరించే స్వతంత్ర సంస్థగా ఉంటుందన్నారు. దీని ద్వారా వేగవంతమైన, తక్కువ ఖర్చుతో, నిపుణుల నిర్ణయం లభించి, సివిల్ కోర్టులపై భారం తగ్గుతుందని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో మరిన్ని క్రీడా పాఠశాలలు స్థాపించాలని, యువ క్రీడాకారుల శిక్షణకు పటిష్టమైన పునాది ఏర్పర్చాలని కేంద్ర ప్రభుత్వానికి ఆయన సలహా నిచ్చారు. ఈ క్రీడా విధానం వల్ల ప్రభుత్వ ఉద్యోగాల్లో క్రీడాకారులకు 3% శాతం రిజర్వేషన్ కల్పించడం, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పలు పతకాలు సాధించిన విజేతలకు దేశంలోనే అత్యధిక నగదు బహుమతులిచ్చి ప్రోత్సహించటం జరుగుతుందన్నారు.

గ్రామీణ క్రీడల అభివృద్ధి విషయానికి వస్తే ప్రతి ప్రభుత్వ పాఠశాలకు ఆట స్థలం ఉండేలా, వార్షిక క్రీడా కార్యక్రమాలు నిర్వహించేలా కృషి చేయాలన్నారు. చిన్న వయసులోనే పిల్లలు క్రీడలలో పాల్గొనేలా ఈ విజన్ సహకరిస్తోందని ఎంపీ వద్దిరాజు తెలిపారు. పలు రకాల క్రీడా కిట్లను పంపిణీ చేపట్టాలని, ఈ బిల్లును ఆమోదించి, యువతకు అవసరమైన వాతావరణం, వనరులు, అవకాశాలు ఇవ్వాలని ప్రభుత్వానికి ఆయన సూచించారు.

హైదరాబాద్ నగరంలో డోపింగ్ ల్యాబ్ ఏర్పాటు చేయాలని, క్రీడాకారులకు పోషకాహారాన్ని అందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు. క్రీడలు ఒక శక్తివంతమైన, ఐక్య, ఆరోగ్యకరమైన దేశ నిర్మాణానికి దోహదపడుతాయని ఎంపీ రవిచంద్ర చెప్పారు.

# కార్మికుల అభ్యున్నతికి అవిరళ కృషిచేసిన గొప్ప నాయకుడు కామ్రేడ్ కెఎల్ మహేంద్ర

- సీపీఐ ఆధ్వర్యంలో మహేంద్ర 18వ వర్ధంతి
- సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు జి.దామోదర్ రెడ్డి



**ఉప్పల్-నవభూమి:** కార్మికుల అభ్యున్నతికి అవిరాల కృషిచేసిన గొప్ప నాయకుడు కామ్రేడ్ కె ఎల్.మహేంద్ర అని, భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) ఉప్పల్ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో ఈసీఐఎల్ లోని కె ఎల్. మహేంద్ర సోషల్ స్టడీ సర్కిల్ హాల్ లో మహేంద్ర 18వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు జీ.దామోదర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ కార్మిక సంఘాల సమాఖ్య మాజీ అధ్యకులుగా, ఏఐటీయూసీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా కామ్రేడ్ కె.ఎల్ మహేంద్ర విశేష కృషి చేశారన్నారు. కామ్రేడ్ మహేంద్ర 1922 నవంబర్ 25 న హైదరాబాద్ లో జన్మించి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో విద్య అభ్యసించే సమయంలో నిజాం సర్కార్ వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని అరెస్ట్ కాబడినారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉక్కు,సిమెంట్, బొగ్గు గని కార్మికుల సమ్మెలకు నాయకత్వం వహించారన్నారు. 1970 నుంచి 1982 వరకు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ శాసన మండలి సభ్యులుగా కొనసాగారని,. 1996 నుంచి 2021 వరకు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) అధ్యక్షునిగా ఏఐటీయూసీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేసారన్నారు. 1999 నుంచి 2001 వరకు ప్రపంచ కార్మిక సంఘాల సమాఖ్య కు అధ్యక్షునిగా ఎన్నికయ్యారన్నారు. 2001 లో సింగరేణి బొగ్గు గని కార్మికుల సమ్మె కొనసాగుతున్న సమయంలో ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమ్మె వలన నష్టాలు వస్తున్నాయి కనుక ఒక రోజు సమ్మె కు మూడు రోజుల వేతనం కోత విధిస్తామని చెప్పగా లాభాలు వస్తే లాభాల వాటాలో 10% వాటా ఇచ్చేందుకు ఒప్పందం చేసుకొని దేశంలో ఏ ప్రభుత్వరంగ సంస్థలలో లేని విధంగా సింగరేణి కార్మికులకు లాభాల వాటా హక్కు సాధించిన గొప్ప నాయకుడు కె.ఎల్ మహేంద్ర అని ఎల్ల కాలం కార్మికుల మదిలో చిరస్థాయిగా ఉంటారన్నారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి.సత్య ప్రసాద్, ఏఐఎస్ఎఫ్ నేతలు సతీష్ కుమార్, మహేష్, అజీమ్ పాషా, సలీం, సమీర్, సాయిలు పాల్గొన్నారు.

## బంగంగా పేపర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ - క్యూ 1లో రూ.21.17 కోట్ల ఆదాయం

**ఎఫ్.వై 26కి ఇది మంచి ఆరంభం**

**హైదరాబాద్, ఆగస్టు 12( నవభూమి):** విభిన్న శ్రేణి క్రాఫ్ట్ పేపర్ తయారీదారు, సరఫరాదారు బంగంగా పేపర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (బి.ఎస్.ఈ: 512025), తన ఆడిట్ చేయని క్యూ 1 ఎఫ్.వై 26 ఫలితాలను ప్రకటించింది. ఈ త్రైమాసికంలో మొత్తం ఆదాయం రూ.21.17 కోట్లు, ఇబిట్డా రూ.1.57 కోట్లు, ఇబిట్డా మార్జిన్ 7.42%, నికర లాభం రూ.0.65 కోట్లు, నికర లాభం మార్జిన్ 3.08%, ఈ.పి.ఎస్ రూ,0.05గా నమోదయ్యాయి. చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కర్భారి ధాత్రక్ మాట్లాడుతూ, మార్కెట్ పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొంటూ కార్యాచరణ సామర్థ్యం, స్థిరమైన వృద్ధిపై దృష్టి కొనసాగిస్తున్నామని తెలిపారు. చెత్త నుండి ఇంధనం, సున్నా ద్రవ ఉత్సర్గ, వ్యర్థాల నుండి వనరుల పునరుద్ధరణ వంటి పర్యావరణ బాధ్యతాయుత చర్యలు వ్యయ పోటీతత్వాన్ని పెంచడమే కాకుండా పర్యావరణ పాదముద్రను తగ్గిస్తున్నాయని చెప్పారు.బంగంగా పేపర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (మునుపటి ఇనర్షియా స్టీల్ లిమిటెడ్) నాసిక్ జిల్లా దిండోరిలో 10,000 చదరపు మీటర్ల విస్తీర్ణంలో అత్యాధునిక సౌకర్యం కలిగిన అనుబంధ సంస్థ బంగంగా పేపర్ మిల్స్‌ను నిర్వహిస్తోంది. రోజుకు 100 మెట్రిక్ టన్నులకు పైగా ఉత్పత్తి సామర్థ్యంతో వివిధ జి.ఎస్.ఎం శ్రేణుల్లో ముడతలు పెట్టిన పేపర్ తయారు చేస్తుంది. ఇవి పేపర్ బ్యాగులు, పేపర్ కోన్‌లు, బోర్డులు, కార్టన్ బాక్స్ తయారీలో ఉపయోగిస్తారు.

## రూ. 1,400 కోట్ల ఐపీవో కోసం డీఆర్‌హెచ్‌పీ దాఖలు చేసిన సిల్వర్ కన్జ్యూమర్ ఎలక్ట్రికల్స్

**హైదరాబాద్ 12 ఆగస్ట్ (నవభూమి) :** రాజ్‌కోట్ ప్రధాన కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహించే సిల్వర్ కన్జ్యూమర్ ఎలక్ట్రికల్స్ (ఎస్‌సీఈఎల్) తమ రూ. 1,400 కోట్ల పబ్లిక్ ఇష్యూకి సంబంధించి మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి ముసాయిదా ప్రాస్పెక్టస్ (డీఆర్‌హెచ్‌పీ) సమర్పించింది. దీని ప్రకారం రూ. 1,000 కోట్ల విలువ చేసే షేర్లను తాజాగా జారీ చేయనుండగా, ఆఫర్ ఫర్ సేల్ కింద (ఓఎఫ్ఎస్) రూ. 400 కోట్ల వరకు విలువ చేసే షేర్లను విక్రయించనుంది. ఎస్‌సీఈఎల్ సంస్థ పంపులు, మోటర్లు, సోలార్ పంపులు, కంట్రోలర్లు, ఫ్యాన్లు, లైటింగ్, ఇతరత్రా కన్జ్యూమర్ ఎలక్ట్రికల్ ఉత్పత్తులు, వ్యవసాయ పరికరాలు సహా పలు ఎలక్ట్రికల్ కన్జ్యూమర్ డ్యూరబుల్స్‌ని భారీ స్థాయిలో ఉత్పత్తి చేస్తోంది. గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లో 1,38,821 చ.మీ. విస్తీర్ణంలో ప్లాంటు ఉంది. 2025 మార్చి 31 నాటికి పంపులు మరియు మోటార్లకు సంబంధించి 24,00,000 యూనిట్లు, ఫ్యాన్లకు సంబంధించి 72,00,000 యూనిట్లు, లైటింగ్ ప్రోడక్టుల విషయంలో 2,19,00,000 యూనిట్లు, వ్యవసాయ పరికరాలకు సంబంధించి 72,000 యూనిట్ల స్థాపిత సామర్థ్యం ఉంది. 2023-2025 ఆర్థిక సంవత్సరాల మధ్య వార్షికంగా 95.17 శాతం స్థాయిలో ఆదాయ వృద్ధి సాధించింది. (మూలం: 1లెటీస్ రిపోర్ట్) రెసిడెన్షియల్, సోలార్ పంపుల సెగ్మెంట్‌లో తయారీ సామర్థ్యాలకు సంబంధించి అతి పెద్ద కంపెనీల్లో ఒకటిగా సంస్థ కార్యకలాపాలు సాగిస్తోంది. కీలక ప్రక్రియలకు సంబంధించి రోబోటిక్ ఆటోమేషన్, కస్టమైజ్డ్ మెషిన్లు మొదలైన మౌలిక సదుపాయాలతో తయారీ ప్లాంటు అత్యంత అధునాతనంగా రూపొందించబడింది. 'సిల్వర్' మరియు 'బేడియా' పేరిట సొంత బ్రాండ్లను విక్రయించడంతో పాటు ప్రముఖ ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ తయారీ సంస్థల కోసం ప్రోడక్టుల డిజైనింగ్, తయారీ, సరఫరా కార్యకలాపాలు కూడా కంపెనీ నిర్వహిస్తోంది.

## రాష్ట్రంలో ఎకో టూరిజం అభివృద్ధిపై దృష్టి సారించాలని

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశం



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 12 :** సింగపూర్ వంటి దేశాల్లో 30 ఎకరాల్లోనే నైట్ సఫారీలు ఉన్నాయని, మనకు భారీ విస్తీర్ణాల్లో అటవీ ప్రాంతాలు.. అందులోనే నదులు, జలపాతాలు ఉన్నందున ఆ వనరులను సద్వినియోగం చేసే ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. అటవీ శాఖపై కమాండ్ కంట్రోల్ సెంటర్ లో మంత్రి కొండా సురేఖ గారితో కలిసి ముఖ్యమంత్రి గారు సమీక్ష నిర్వహించి పలు ఆదేశాలు జారీ చేశారు. అమ్రాబాద్, కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫారెస్టులున్నా తెలంగాణ వాసులు ఇతర రాష్ట్రాల్లోని బందీపూర్, తడోబా వంటి ప్రాంతాలకు పులుల సందర్శనకు వెళుతున్నారు. అమ్రాబాద్, కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫారెస్టులకు సందర్శకుల సంఖ్య పెంచేలా సౌకర్యాలు కల్పించాలి. అటవీ, రెవెన్యూ శాఖల మధ్య భూ వివాదాల పరిష్కారానికి కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించి సంయుక్త సర్వే చేపట్టాలి. వరంగల్ కాకతీయ జూ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలి. హైదరాబాద్ తర్వాత రాష్ట్రంలో పెద్ద నగరమైన వరంగల్‌లో జూ ను ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యంతో అభివృద్ధి చేసేందుకు ఉన్న అవకాశాలపై అధ్యయనం చేయాలి. అటవీ జంతువుల దాడిలో మృతిచెందిన లేదా గాయపడిన వారికి, పశువులు, పెంపుడు జంతువులు కోల్పోయిన వారికి తక్షణమే పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలి. అందుకు సీఎంఆర్‌ఎఫ్ నుంచి అవసరమైన మేరకు నిధులు వినియోగించుకోవాలి. అటవీ శాఖ పరిధిలో చేపడుతున్న రహదారులు, ఇతర అభివృద్ధి పనులకు అవసరమైన అనుమతుల విషయంలో అటవీ శాఖ, ఆయా పనులు చేపడుతున్న శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలి. కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ నుంచి అనుమతులను సాధ్యమైనంత త్వరగా సాధించాలి. అడవుల్లో వన్య ప్రాణుల సంరక్షణ, వాటి కదలికలను గమనించేందుకు ఏర్పాటు చేసిన కెమెరాలన్నింటిని కమాండ్ కంట్రోల్ సెంటర్ కు అనుసంధానించాలి.

అటవీ శాఖలో అధికారుల కొరతను దృష్టిలో పెట్టుకుని రాష్ట్రానికి తగిన సంఖ్యలో ఐఎఫ్ఎస్ అధికారుల కేటాయింపుపై కేంద్రంతో సంప్రదించాలి. అటవీ శాఖలో ప్రమోషన్లు, ఉద్యోగాల భర్తీకి సంబంధించిన ప్రతిపాదనలను తక్షణమే సిద్ధం చేయాలి. శాఖలో ఉత్తమ పని తీరు కనబరిచే వారికి అవార్డులను ఇచ్చే ప్రక్రియను పునరుద్ధరించాలి. ఈ సమావేశంలో అటవీ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## జేఎన్టీయూహెచ్, జర్మనీ విశ్వవిద్యాలయాలతో

## అంతర్జాతీయ ఎంఓయూలపై వివరణ

- గత 20 ఏళ్లుగా అనేక ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ విద్యా సంస్థలతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్న చరిత్ర ఉంది
- విద్యార్థులు, తల్లిదండ్రులు ఎటువంటి సందేహాలున్నా నేరుగా యూనివర్సిటీని సంప్రదించాలి
- ఇండో యూరో సింక్రొనైజేషన్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా రాజ్ వంగపండు అధికారిక భాగస్వామిగా నియామకం





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 12:** జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ (జేఎన్టీయూహెచ్) జర్మనీ విశ్వవిద్యాలయాలతో కుదుర్చుకున్న అంతర్జాతీయ అవగాహన ఒప్పందాల (ఎంఓయూలు)పై సోషల్ మీడియాలో వినిపిస్తున్న తప్పుడు ప్రచారానికి ప్రతిస్పందిస్తూ విశ్వవిద్యాలయ ఉపకులపతి మంగళవారం మీడియాతో మాట్లాడారు. గత 20 ఏళ్లుగా జేఎన్టీయూ హెచ్ అనేక ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ విద్యా సంస్థలతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నదని, ప్రస్తుతం అమెరికా, యూరప్‌తో పాటు ఆరు ఎంఓయూలు అమల్లో ఉన్నాయని తెలిపారు. తాజాగా జర్మనీకి చెందిన రాయట్లింగెన్ యూనివర్సిటీ, కాసెల్ యూనివర్సిటీలతో మూడు ప్రధాన ఒప్పందాలు కుదిరాయని వివరించారు. బీటెక్ ప్లస్ ఎంఎస్ ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రాం, రాయట్లింగెన్ యూనివర్సిటీ కంప్యూటర్ ఇంజినీరింగ్ విభాగంలో 3 సంవత్సరాలు జేఎన్టీయూహెచ్‌లో, తర్వాత 2.5 సంవత్సరాలు రాయట్లింగెన్ యూనివర్సిటీలో చదివే అవకాశమున్న సమగ్ర కోర్సు. బీటెక్ డిగ్రీని జేఎన్టీయూహెచ్, ఎంఎస్ డిగ్రీని రాయట్లింగెన్ యూనివర్సిటీ ప్రదానం చేస్తుందన్నారు.రెండు సంవత్సరాల అంతర్జాతీయ ఎంఎస్ ప్రొఫెషనల్ సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్ ఒక సెమిస్టర్ జేఎన్టీయూహెచ్‌లో, మిగిలిన మూడు సెమిస్టర్‌లు రాయట్లింగెన్‌లో జరుగుతాయి. ఎంఎస్ డిగ్రీను రాయట్లింగెన్ యూనివర్సిటీ అందిస్తుందని తెలిపారు. ఎంఎస్ కాసెల్ యూనివర్సిటీ రిన్యూవబుల్ ఎనర్జీ అండ్ ఎనర్జీ ఎఫిషెన్సీ మేనేజ్‌మెంట్, ఇంజినీరింగ్ అండ్ అప్లికేషన్స్‌లో ఒక సెమిస్టర్ జేఎన్టీయూహెచ్‌లో, మూడు సెమిస్టర్‌లు కాసెల్‌లో చదివే అవకాశం. ఎంఎస్ డిగ్రీని కాసెల్ యూనివర్సిటీ ప్రదానం చేస్తుందని చెప్పారు. ఈ కోర్సులు అన్నీ ఉన్నత విద్యా ప్రమాణాలతో, విశ్వవిద్యాలయ పూర్తి మద్దతుతో అందుబాటులో ఉన్నాయని, ఎలాంటి అపోహలకు తావులేదని ఉపకులపతి స్పష్టం చేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఎటువంటి సందేహాలున్నా నేరుగా యూనివర్సిటీని సంప్రదించాలని సూచించారు. రాయట్లింగెన్ యూనివర్సిటీకి చెందిన నాలెడ్జ్ ఫౌండేషన్ పరిశ్రమోన్ముఖ అండర్‌గ్రాడ్యుయేట్, పోస్ట్‌గ్రాడ్యుయేట్ కోర్సులు, ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్, సామర్థ్య నిర్మాణం, అంతర్జాతీయ విద్యా కార్యక్రమాలను పర్యవేక్షిస్తుందని వివరించారు. జర్మన్ మాధ్యమంలో జరిగే సాధారణ కోర్సులకు తక్కువ ఫీజులు ఉంటే, ఇంగ్లీష్ మాధ్యమంలో పరిశ్రమోన్ముఖ కోర్సులకు ఎక్కువ ఫీజులు వసూలు చేస్తారని తెలిపారు. భారత కార్యకలాపాలకు ఇండో యూరో సింక్రొనైజేషన్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ రాజ్ వంగపండు అధికారిక భాగస్వామిగా నియమించబడ్డారని తెలిపారు. ఈ ఎంఓయూల పూర్తి వివరాలు జేఎన్టీయూహెచ్ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని ఉపకులపతి వెల్లడించారు.

## సెబీకి డీఆర్‌హెచ్‌పీ సమర్పించిన వర్మోరా గ్రానిటో

**హైదరాబాద్ 12 ఆగస్ట్ (నవభూమి):** రాజ్‌కోట్ ప్రధాన కేంద్రంగా కార్యకలాపాలు సాగించే వర్మోరా గ్రానిటో (వీజీఎల్) (వర్మోరా గ్రానిటో) తమ ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్‌కి (ఐపీవో) సంబంధించి మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి ముసాయిదా ప్రాస్పెక్టస్ (డీఆర్‌హెచ్‌పీ)ని సమర్పించింది. ఆఫర్ కింద రూ. 400 కోట్ల విలువ చేసే షేర్లను తాజాగా జారీ చేయనుండగా, 5,24,35,268 వరకు షేర్లను ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్‌ఎస్) కింద విక్రయించబడతాయి. ఇన్వెస్టర్ సెల్లింగ్ షేర్‌హోల్డర్ కస్తూర ఇన్వెస్ట్‌మెంట్స్, ప్రమోటర్ గ్రూప్ సెల్లింగ్ షేర్‌హోల్డర్లయిన పర్సోత్తమ్‌భాయ్ జీవ్‌రాజ్‌భాయ్ పటేల్, రమన్‌భాయ్ జీవ్‌రాజ్‌భాయ్ వర్మోరా, వల్లభ్‌భాయ్ జీవ్‌రాజ్‌భాయ్ వర్మోరా ఓఎఫ్‌ఎస్ కింద షేర్లను విక్రయించనున్నారు. 2025 ఆర్థిక సంవత్సరంలో భారతీయ టైల్స్ మార్కెట్‌లో వీజీఎల్ అగ్రగామి సంస్థల్లో ఒకటిగా ఉంది. టెక్నోప్యాక్ నివేదిక ప్రకారం 2023 నుంచి 2025 ఆర్థిక సంవత్సరాల మధ్య కాలంలో సీఏజీఆర్ ప్రాతిపదికన ఆదాయాలపరంగా, భారత్‌లోని ఎంపిక చేసిన లిస్టెడ్ పోటీ సంస్థల్లో అత్యంత వేగంగా ఎదుగుతున్న సంస్థల్లో ఒకటిగా ఉంది. వీజీఎల్ విస్తృత స్థాయిలో అత్యంత నాణ్యమైన, మన్నికైన టైల్స్ శ్రేణిని ఉత్పత్తి చేస్తోంది. ప్రధానంగా జీవీటీలాంటి ప్రీమియం ఉత్పత్తులను విక్రయిస్తోంది. 2025, 2024 2023 ఆర్థిక సంవత్సరాల్లో ఆదాయంలో వీటి వాటా వరుసగా 78.71%, 75.37% మరియు 69.35% స్థాయిలో నమోదైంది. వీజీఎల్‌కి గుజరాత్‌లోని మోర్బి క్లస్టర్లో వీజీఎల్‌కి తొమ్మిది ప్లాంట్లు ఉన్నాయి. జేఎం ఫైనాన్షియల్ లిమిటెడ్, గోల్డ్‌మన్ శాక్స్ (ఇండియా) సెక్యూరిటీస్ ప్రైవేట్ లిమిటెడ్, ఎస్‌బీఐ క్యాపిటల్ మార్కెట్స్ లిమిటెడ్ సంస్థలు ఈ ఇష్యూకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్స్‌గా, ట్రైలీగల్ సంస్థ లీగల్ కౌన్సిల్‌గా వ్యవహరిస్తోంది

## సెబీకి డీఆర్‌హెచ్‌పీ దాఖలు చేసిన బీఎల్‌ఎస్ పాలిమర్స్ లిమిటెడ్

**హైదరాబాద్ 12 ఆగస్టు (నవభూమి):** కస్టమ్ ఫార్ములేటెడ్ పాలిమర్ కాంపౌండ్స్ తయారీ సంస్థ బీఎల్‌ఎస్ పాలిమర్స్ లిమిటెడ్ తమ పబ్లిక్ ఇష్యూకి సంబంధించి మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి ముసాయిదా ప్రాస్పెక్టస్ దాఖలు చేసింది. దీని ప్రకారం ఐపీవో కింద 1,70,00,000 ఈక్విటీ షేర్లను తాజాగా జారీ చేయనుంది. ఒక్కో షేరు ముఖ విలువ రూ. 10గా ఉంటుంది. విద్యుత్, టెలికమ్యూనికేషన్, రైల్వే తదితర పరిశ్రమల్లో ఉపయోగించే వైర్లు, కేబుల్స్‌కి తుప్పు, ఇతరత్రా వాతావరణ ప్రభావాల నుంచి రక్షణ కల్పించేందుకు, షీతింగ్, జాకెటింగ్, ఇన్సులేషన్ చేయడానికి పాలిమర్ కాంపౌండ్‌లను ఉపయోగిస్తారు. ఆయిల్, గ్యాస్ తదితర పరిశ్రమల్లో కంపెనీ ఉత్పత్తులు కీలక పాత్ర పోషిస్తాయి. యూనిస్టోన్ క్యాపిటల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఈ ఇష్యూకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్‌గా వ్యవహరిస్తోంది.

## లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 12 :** మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి , ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రివర్యులు కెప్టెన్.ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి సహకారంతో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

**లబ్ధిదారుని వివరాలు:-** దోసపాటి అశోక్ తండ్రి ఆశీర్వాదం నివాసం:- ధర్మపురం గ్రామం, పెన్ పహాడ్ మండలం 22,500/- (ఇరవై రెండు వేల ఐదు వందల రూపాయలు)



# గ్రామీణ క్రీడా మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యత

### ■ రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 12 :** గ్రామీణ ప్రాంతాల్లో క్రీడల అభివృద్ధి జరగాలంటే క్రీడా మౌలిక సదుపాయాలు మెరుగుపడాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఈరోజు మక్తల్ నియోజకవర్గం మక్తల్,ఆత్మకూరు,నార్వ, ఉట్కూరు మండల కేంద్రాల్లో మరియు అమరచింత, వనపర్తి జిల్లా కేంద్రాల్లో క్రీడా మైదానాలు మౌలిక సదుపాయాల ఏర్పాటు కై అధికారులతో ఆయన ఆయా ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలు అభివృద్ధి చెందాలంటే మండలా నియోజకవర్గ కేంద్రాల్లో క్రీడా మౌలిక సదుపాయాలు సమృద్ధిగా ఉండాలని ఆ ఆలోచన తోటే ఇప్పటివరకు మౌలిక సదుపాయాలేని మండల కేంద్రాల పైన దృష్టి సారిస్తున్నామని తెలిపారు. అంచలంచలుగా అన్ని నియోజకవర్గాల్లో మండల కేంద్రాల్లో క్రీడా మైదానాలు ఏర్పాటు అయ్యే విధంగా కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. క్రీడల అభివృద్ధికి నూతన క్రీడా విధానం ప్రకటించుకొని దాని పటిష్టంగా అమలు చేయడానికి జరుగుతున్న కృషిలో భాగంగానే క్రీడా మైదానాల నిర్మాణము మౌలిక సదుపాయాల పై దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ఒక దశాబ్ద కాలం నుండి ఎంతో వెనకబాటుకు గురైన మక్తల్ నియోజకవర్గంలో సమర్థవంతమైన క్రీడాకారులు ఉన్నారని వారిని గుర్తించి ప్రోత్సహించడానికి కృషి చేస్తామని తెలిపారు. స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ మంత్రి వాకిటి




శ్రీహరి గారి నేతృత్వంలో గ్రామీణ క్రీడా రంగ మౌలిక సదుపాయాలపై దృష్టి సారిస్తూ స్పష్టమైన కార్యాచరణకు పూనుకోవడం హర్షనీయమని అన్నారు.

**పోస్టర్ ఆవిష్కరణ-** అన్ని రాష్ట్రాల్లో కన్నా ఈ సంవత్సరం తెలంగాణ రాష్ట్రంలో జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహిస్తామని క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో జాతీయ క్రీడాల దినోత్సవం అని పురస్కరించుకొని స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 25వ తేదీన ఎల్ బి టెన్నిస్ కాంప్లెక్స్ లో సూపర్ స్పెషాలిటీ హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. దీనికి సంబంధించిన పోస్టర్ ను మంత్రి ఆవిష్కరించారు.

ఈ పర్యటనలో మంత్రి వాకిటి శ్రీహరి గారి వెంట స్పోర్ట్స్ అథారిటీ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి సోనీ బాలాదేవి, జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి స్థానిక ప్రజా ప్రతినిధులు స్పోర్ట్స్ అథారిటీ అధికారులు చంద్రారెడ్డి, రవీందర్, భాష, అశోక్ కుమార్ మధు తదితరులు పాల్గొన్నారు.

# 17 ప్యాకేజీల ద్వారా 5,190 కిమీ మేర రోడ్ల అభివృద్ధి

### హైటెక్స్‌లో నిర్వహించిన రోడ్లపై సమావేశం

### ■ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు






**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 12 :** రాష్ట్రంలో పెద్ద ఎత్తున రహదారులను అభివృద్ధి చేస్తాం గత ప్రభుత్వం అభివృద్ధి పనుల బకాయిలు 45,000 కోట్లను వారసత్వంగా ఇచ్చి వెళ్ళింది తెలంగాణ రైజింగ్‌లో కాంట్రాక్టర్లు భాగస్వాములు కావాలి, రోడ్డు పనుల్లో చిన్న కాంట్రాక్టర్లకు అవకాశం కల్పిస్తాం రాష్ట్రంలో పెద్ద ఎత్తున రహదారుల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్తు క్యాబినెట్ కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఈ లక్ష్యాలు సాధించేందుకు కోరి కొట్లాడి ప్రత్యేక రాష్ట్రాన్ని తెచ్చుకున్నామో ఆ లక్ష్యాల సాధనకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందన్నారు. రహదారులు నాగరికతకు చిహ్నాలు, రహదారులు అభివృద్ధి జరిగితే మారుమూల ప్రాంతాల నుంచి ఎక్కడికైనా ఉత్పత్తి అయిన వస్తువులను సునాయాసంగా తరలించవచ్చని అన్నారు. రహదాల నిర్మాణంతో పరిశ్రమలు పెరిగి తద్వారా మన రాష్ట్ర యువతకు ఉపాధి, ఆదాయం సమకూరుతుందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం సంక్షేమ కార్యక్రమాలే కాదు తెలంగాణ రైసింగ్ లో భాగంగా పరిశ్రమలు, విద్య, వైద్య రంగాలను ముందుకు తీసుకు వెళుతుందని తెలిపారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో 17 ప్యాకేజీల ద్వారా రాష్ట్రంలో 7,947 కిలోమీటర్ల మేర, రోడ్లు భవనాల శాఖ పరిధిలో 17 ప్యాకేజీల ద్వారా 5,190 మేరకు రోడ్లు అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. క్యాబినెట్ ఆమోదించిన రోడ్డు పనులకు త్వరితగతిన టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని, కాంట్రాక్టర్లకు ఆర్థికంగా ప్రోత్సాహం కల్పించేందుకు బ్యాంకర్ల తోనూ సమావేశం ఏర్పాటు చేసినట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. కాంట్రాక్టర్ల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వానికి అవగాహన ఉందని, గత ప్రభుత్వ పెద్దలు 1.75 లక్షల కోట్ల అభివృద్ధి పనులకు ఒప్పందాలు చేసుకొని, 45 వేల కోట్ల విలువైన పనులకు టోకెన్లు జారీ చేసి ఆ బకాయిలు చెల్లించకుండా మాకు వారసత్వంగా ఆర్థిక భారాన్ని మిగిల్చి వెళ్లారని డిప్యూటీ సీఎం తెలిపారు. ముఖ్యమంత్రి మొదలు మంత్రులు, ప్రభుత్వ సెక్రటరీలు దృష్టి పెట్టి పనిచేయడంతో క్రమంగా ఆర్థిక పరిస్థితులు చక్కబడుతున్నాయి కాంట్రాక్టర్ల ఇబ్బందులను అధిగమించే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుందని డిప్యూటీ సీఎం భరోసా ఇచ్చారు. కాంట్రాక్టర్లు, పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు సంపద సృష్టిలో భాగస్వాములుగా ప్రజా ప్రభుత్వం భావిస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మానవీయ కోణంలో పనిచేస్తుంది, ట్రాఫిక్ ను దృష్టిలో పెట్టుకుని రాష్ట్రంలో ఇంకా కొన్ని రోడ్లను ఫోర్ లైన్ రోడ్లుగా మార్చాల్సి ఉంది త్వరగా ఆ జాబితా రూపొందించి క్యాబినెట్లో పెట్టి ఆమోదం పొందాలని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు. రోడ్లకు రాష్ట్ర ప్రభుత్వ వాటా 40 శాతం నిధుల సమీకరణకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది, భవిష్యత్తులో కాంట్రాక్టర్లకు ఇబ్బందులు ఉండవని డిప్యూటీ సీఎం తెలిపారు. తెలంగాణ రైజింగ్ లో కాంట్రాక్టర్లు భాగస్వాములు కావాలి, రోడ్డు పనుల్లో చిన్న కాంట్రాక్టర్లకు అవకాశం కల్పిస్తాం అన్నారు.

## తెలంగాణలో మాల్స్, ఆసుపత్రులు, హొటల్స్ రంగాల్లో

## పెట్టుబడులపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో చర్చించిన బృందం

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 12 :** రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటీ, పరిశ్రమలు, కామర్స్ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో ప్రత్యేకంగా సమావేశమైన యూకే ప్రతినిధి బృందం. తెలంగాణలో మాల్స్, ఆసుపత్రులు, హొటల్స్ రంగాల్లో పెట్టుబడులపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో చర్చించిన బృందం. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క భేటి అయిన వారిలో జైల్స్ మెంబ్రే, మార్క్ అప్టన్, కోనాల్ ఫెరెట్, నాగెన్ సనత్‌కుమార్, సాయి రత్నాకర్ పెంటపాటి, ఫణి గుడివాడ అభి కొమ్మాని తదితరులు ఉన్నారు.



# ఎఫ్‌వై 26 తొలి త్రైమాసికంలో కెప్టెన్ పాలీప్లాస్ట్ నికర లాభం 51% వృద్ధి

హైదరాబాద్, ఆగస్టు 12(నవభూమి): కెప్టెన్ పాలీప్లాస్ట్ లిమిటెడ్ (బీఎస్ఈ: 536974), సూక్ష్మ నీటిపారుదల పరిష్కారాల ప్రముఖ తయారీదారు, సౌర ఈపీసీ విభాగంలో కార్యకలాపాలను విస్తరించిన ఈ సంస్థ, ఎఫ్.వై 26 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసిక ఆడిట్ చేయని ఫలితాల్లో 51% స్వతంత్ర నికర లాభ వృద్ధి, 7% వార్షిక ఆదాయ వృద్ధి నమోదు చేసింది. ఎబిటిడిఏ మార్జిన్‌లు విస్తరించాయి. సంస్థ గుజరాత్‌లో డిజివిసిఎల్ ద్వారా పీఎం కుసుమ్ పథకం కింద సౌర పంపుల సరఫరా కోసం ఎంప్యానెల్‌మెంట్ సాధించింది. పీఎం సూర్య ఘర్, పర్ డ్రాప్ మోర్ క్రాప్ వంటి పథకాలతో సౌర ఈపీసీ, మైక్రో ఇరిగేషన్ వ్యాపారాల్లో డిమాండ్ పెరుగుతోంది. నివాస పైకప్పు సౌర స్వీకరణ, రైతుల ఆధునిక నీటిపారుదల సాంకేతికతల వైపు మలుపు ఈ వృద్ధికి తోడ్పడుతున్నాయి. 1997లో స్థాపించబడిన ఈ సంస్థ గుజరాత్ రాజ్‌కోట్, ఆంధ్రప్రదేశ్ కర్నూలులో తయారీ యూనిట్లు, 16 రాష్ట్రాల్లో పంపిణీ నెట్‌వర్క్ కలిగి ఉంది. ఆఫ్రికా, లాటిన్ అమెరికా, మధ్యప్రాచ్య మార్కెట్లకు ఉత్పత్తులు ఎగుమతి చేస్తోంది. ఇటీవలి కాలంలో సౌర ఈపీసీ రంగంలోకి ప్రవేశించి, ఐఓసిఎల్‌తో పాలిమర్ ఉత్పత్తుల మార్కెటింగ్‌లో భాగస్వామ్యం సాధించింది. త్వరలో ప్రారంభమయ్యే అహ్మదాబాద్ ప్లాంట్ (70,000 చదరపు అడుగులు) కీలక భాగాల తయారీలో ప్రత్యేకత కలిగి ఉండి, ఉత్పత్తి సామర్థ్యం, లాభదాయకత పెంపునకు తోడ్పడనుంది. వాణిజ్య అమ్మకాల మిశ్రమం పెంచి, సబ్సిడీ లేని మైక్రో ఇరిగేషన్, పీవీసీ పైపులు, ఎగుమతులను విస్తరించడమే లక్ష్యం. ఎఫ్.వై 25 (కన్సాలిడేటెడ్)లో మొత్తం ఆదాయం ?289.77 కోట్లు, ఎబిటిడిఏ ?35.11 కోట్లు, నికర లాభం ?31.32 కోట్లు నమోదయ్యాయి.

# రోస్టర్ విధానంలో మార్పులు చేయండి



హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 12 :మాల సంఘాల ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు కి రోస్టర్ విధానంలో మాల విద్యార్థులు జరుగుతున్న విద్య ఉద్యోగాల్లో జరుగుతున్న అన్యాయంపై ఈరోజు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బేర బాలకిషన్ ,రాంచందర్ , నామ సైదులు రాహుల్ , ప్రనెయ్ అన్న,వీర స్వామి,అరుణ్ , రేణు కార్తీక్ అన్న పలువురు నాయకులు పాల్గొనడం జరిగింది


# గౌరవ డాక్టరేట్ అందుకున్న నారాయణరెడ్డి నుంచి సత్కరించిన ఇన్చార్జి కొలను హనుమంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 12:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 4 వ వార్డ్ అధ్యక్షులు మద్ది నారాయణరెడ్డికీ గౌరవ డాక్టరేట్ అవార్డుతో సత్కరించిన సందర్బంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్హన్మంత్రెడ్డినిమర్యాదపూర్వకంగా కలిశారు అనంతరం హన్మంతన్న శాల్వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియాజేసారు. ఈ కార్యక్రమంలో వీరబాబు గౌడ్, సయ్యద్ రఫత్, జెగ్గా మధుసూదన్ రెడ్డి ,సురేందర్ కుమార్, మహముద్, రవీందర్ రెడ్డి, అంబారెడ్డీ, మురళి, నవీన్ పాల్గొన్నారు.



# అప్పులపైన కాంగ్రెస్ అబద్దాలను తప్పని చెప్పిన పార్లమెంట్: కేటీఆర్






**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 12 :** బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ అప్పు 8 లక్షల కోట్లు కాదు.రూ. 3.5 లక్షల కోట్లు మాత్రమే!- పార్లమెంట్ లో స్పష్టం చేసిన కేంద్ర ప్రభుత్వం ఇన్ని రోజుల నుంచి అప్పుల మీద రేవంత్ రెడ్డి చెపుతున్నదంతా పచ్చి అబద్దం-బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు పార్లమెంట్ లో కేంద్రం ఇచ్చిన సమాధానంతో కాంగ్రెస్ ప్రభుత్వ నాటకాలు బట్టబయలు అయ్యాయి మేం అప్పులు చేసి ఆస్తులు సృష్టిస్తే కాంగ్రెస్ ఆర్థికంగా దివాళా తీయిస్తోంది- కేటీఆర్ కేసీఆర్ ప్రభుత్వం 8 లక్షల కోట్ల అప్పు చేసిందని పిచ్చోడిలా గాయి గాయి చేసిన రేవంత్ రెడ్డి చెంప ఛెల్లుమనేలా కేంద్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చిందన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారక రామారావు. కాంగ్రెస్, బీజేపీలు ఆరోపిస్తున్నట్టుగా తమ హయాంలో రాష్ట్ర అప్పు 8 లక్షల కోట్ల కాదని, కేవలం 3.5 లక్షల కోట్లు మాత్రమే అన్న నిజాన్ని స్వయంగా కేంద్ర ప్రభుత్వమే ఒప్పుకుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పుల విషయంలో రేవంత్ రెడ్డి అండ్ గ్యాంగ్ చేసిన ఆరోపణలు పచ్చి అబద్దాలన్న సంగతి పార్లమెంట్ లో ఇవాళ నిరూపించబడిందన్నారు. గత ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయడానికి రూ. 8 లక్షల కోట్ల అప్పులంటూ నిరాధార ప్రచారానికి దిగిన రేవంత్ రెడ్డి, ఇతర కాంగ్రెస్ నేతలు ఇప్పుడు ముఖం ఎక్కడ పెట్టుకుంటారని కేటీఆర్ ప్రశ్నించారు.

# ఘోష్ కమిషన్ నివేదికతో దెబ్బతిన్న సీడీఓ ప్రతిష్ఠ

**(1వపేజీ తరువాయి)**చేపట్టడం అత్యవసరమని ఆయన పేర్కొన్నారు. అందుకు రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం మధ్యాహ్నం డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ సచివాలయంలో నీటిపారుదల శాఖాధికారులతో ఆయన విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. నీటిపారుదల శాఖా ప్రధాన కార్యదర్శి రాహుల్ బొజ్జా,ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్,ఇ. ఎన్.సో అంజద్ హుస్సేన్,రమేష్ బాబు లతో పాటు నీటిపారుదల శాఖా జాయింట్ సెక్రటరీ కే. శ్రీనివాస్ సి.డి.ఓ సి.ఇ యం.సత్యనారాయణ రెడ్డి,సి.ఇ లు అజయ్ కుమార్,మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా సి.డి.ఓ ను బలోపేతం చేయాల్సిన ఆవశ్యకతను వివరించారు. ముక్యంగా ప్రాజెక్టుల డిజైన్ ల రూపకల్పనలో ఆధునిక పరిజ్ఞానం అందుబాటులోకి తీసుకరావాలన్నారు. అందుకు అవసరమైన లేటెస్ట్ సాఫ్ట్ వేర్ ను ఏర్పాటు చేసుకోవడంతో పాటు ఇతర మౌలిక సదుపాయాల కల్పనలో ముందుండాలన్నారు ఒకప్పుడు సి.డి.ఓ ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు యావత్ భారతదేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. వందేళ్ల క్రితం నిర్మించిన నిజాం సాగర్ ప్రాజెక్టు నుండి మొదలు పెడితే ఉభయ తెలుగు రాష్ట్రాలలో నిర్మించిన ప్రధాన ప్రాజెక్ట్ నిర్మాణాలలో వినియోగించిన సాంకేతికత తెలంగాణా సి.డి.ఓ ప్రతిభకు పట్టం కడుతుందన్నారు. అటువంటి ప్రతిభ చాటుకునేందుకు సి.డి.ఓ సంస్థ కృషి చేయాలని ఆయన ఉద్బోధించారు. అటువంటి సంస్థ విశ్వసనీయత గలిగిన సంస్థకు ఎట్టి పరిస్థితిలలోనూ నష్టం వాటిల్లబోనియమని లోపాలు సరిదిద్ది అదే ప్రతిష్టను ఇనుమడింప చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. అదే సమయంలో సి.డి.ఓ లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి తక్షణం చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన ప్రకటించారు అన్నీ స్థాయిలలో ఉద్యోగాల భర్తీ చేపట్టడం సంస్థను బలోపేతం చేయడంలో బాగామే నన్నారు. ఐ. ఐ. టి లు,ఎన్.ఐ టి ల వంటి ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయాల నుండి నీటిపారుదల శాఖలో నియమితులైన ఇంజినీర్లను సి.డి.ఓ లో పోస్టింగ్ ఇవ్వబోతున్నట్లు ఆయన వెల్లడించారు. నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణాలు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడుకున్నవి కావడంతో ప్రతిభావంతులైన ఇంజినీర్ల సేవలు వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ప్రాజెక్టుల నిర్మాణంలో నిర్దిష్టమైన ఇంజినీరింగ్, సృజనాత్మక అవసరమని అది అత్యుత్తమ శిక్షణ పొందిన నిపుణుల ద్వారానే సాధ్యపడుతుందన్నారు. అటువంటి నిష్ణాతులైన ఇంజినీర్లను వినియోగిస్తూ అత్యాధునిక పరిజ్ఞానం వినియోగించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను యుద్ద ప్రాతిపదికన ఏర్పాటు చేసుకోవాలన్నారు. పదవీ విరమణ పొందిన అనుభవం కలిగిన అనుభవజ్ఞులైన వారి సేవలు కుడా వినియోగించుకునిఅద్భుతమైన ఫలితాలు రాబట్టలన్నారు. అంతే గాకుండా నీటిపారుదల శాఖా చేపట్టిన ప్రాజెక్టుల నిర్మాణంలో ఎలక్ట్రోమెకానికల్ ఇంజినీరింగ్ ప్రాముఖ్యత మునుముందు మరింత పెరగబోతుందన్నారు. అటువంటి సమయంలో లోతైన పరిజ్ఞానం కలిగి ఉన్న నిపుణులను నియమించడం ద్వారా సి.డి.ఓ తిరిగి పూర్వవైభవం చాటుకుంటుందన్నారు.

# సిసి రోడ్డు పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ బన్నాల

■ సిసి రోడ్డు నిర్మాణ పనులో నాణ్యతాప్రమాణాలు పాటించకుంటే కఠిన చర్యలు: కార్పొరేటర్ బన్నాల





**ఉప్పల్ -నవభూమి:** చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ జిహెచ్ఎంసి అధికారులు,కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలిసి రాఘవేంద్ర నగర్ కాలనీలో సుమారు 17 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సిసి రోడ్ పనులను పర్యవేక్షించారు. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ సమయంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు పర్యవేక్షణ తప్పకుండా ఉండాలని, కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని, కాలనీలో ఉండే ప్రజలకు నిర్మాణ సమయంలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలని, నాణ్యత ప్రమాణాలలో ఎటువంటి జాప్యం జరిగిన కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఈకార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ రాధిక,వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్,కోకొండ జగన్, బాలకృష్ణ గౌడ్,శ్యామ్,బీరప్ప గడ్డ బాలు,బంటి గౌడ్, రాఘవేంద్ర నగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, సభ్యులు రవి వర్మ, కృష్ణారెడ్డి,విబిఎస్ కే భాస్కరరావు,సత్యనారాయణ,గౌసుద్దీన్,పాల్గొన్నారు.

# వైభవంగా ముగిసిన శ్రీశ్రీశ్రీ రాఘవేంద్ర స్వామి 354వ ఆరాధన ఉత్సవాలు

## ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్ -నవభూమి:** హబ్సిగూడ డివిజన్ గణేష్ నగర్ లో గల రాఘవేంద్ర స్వామి దేవాలయంలో శ్రీశ్రీశ్రీ రాఘవేంద్ర స్వామి 354వ ఆరాధన ఉత్సవాల సందర్భంగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ స్వామి వారి ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మౌలాలి ప్రభుత్వాసుపత్రి డాక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రత్యూషకు పలువురు నేతల అభినందనలు



**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :** మౌలాలి ప్రభుత్వ ఆసుపత్రి నూతన డాక్టర్ గా ప్రత్యూష మంగళవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మౌలాలి డివిజన్ కు సంబంధించిన బిఆర్ఎస్ నాయకులు ఆమెను కలిసి పుష్ప గుచ్ఛాలు శాలువ తో సన్మానించారు. ఈ సందర్భంగా డివిజన్ నాయకులు మాట్లాడుతూ మౌలాలి ప్రాంతంలో ఎక్కువగా పేదలు మైనార్టీ వర్గాలు ఉంటారని వీరికి సరైన వైద్యం సేవలందించేందుకు అంకిత భావంతో కృషి చేయాలని డాక్టర్ ప్రత్యూష కు విజ్ఞప్తి చేశారు.

ఇక్కడి అప్పర్ ప్రైమరీ హెల్త్ సెంటర్ కు అవసరమైన సౌకర్యాలు కావలసి వస్తే మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తో చెప్పి సౌకర్యాల ఏర్పాటుకు కృషి చేస్తామని నేతలు డాక్టర్ ప్రత్యూష కు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మా రెడ్డి రాజశేఖర్ రెడ్డి, మహమ్మద్ ఉస్మాన్,వంశీ ముదిరాజ్, మారుతి ప్రసాద్, మదన్, అజమ్,జియా పాల్గొన్నారు.

# విద్యార్థులకు శాపంగా మారిన ప్రభుత్వ నిర్లక్ష్యం

- ఏనుగు సుదర్శన్ రెడ్డి
- విద్యార్థులను పట్టించుకోని ఎమ్మెల్యే మల్లారెడ్డి
- పాఠశాల ముందు శ్రమదానం చేసిన బిజెపి నాయకులు







**మేడ్చల్ - ఆగష్టు 12:(నవభూమి ప్రతినిధి)** రాష్ట్ర ప్రభుత్వం అధికారులు పట్టించుకోకపోతే విద్యార్థుల బాగోగులుఎవరుచూసుకోవాలన్నారు. విద్యార్థులకు ఓటు హక్కు లేదని పట్టించుకోని స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డిదీనిపై వెంటనే స్పందించాలంటున్నా సుదర్శన్ రెడ్డి నియోజకవర్గం జవహర్ నగర్ లో జిల్లా పరిషత్ పాఠశాల వద్ద గత పది రోజులుగా కురుస్తున్న వర్షాలకు గేటు ముందు మురికి నీరు నిలవడంతో విద్యార్థులకు సమస్యగా మారిన మురికి నీరు ప్రభుత్వం అధికారులు ఏ ఒక్కరు పట్టించుకోకపోవడంతో సోషల్ మీడియా ద్వారా సమస్యలను తెలుసుకున్న మేడ్చల్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి వెంటనే స్పందించి పాఠశాలకు చేరుకొని అక్కడ పరిశీలించగా దోమలతో పెద్ద మురికి నీటి మడుగు మారినా స్కూల్లో పారుతున్న మూర్కినీటిని చూసిన సుదర్శన్ రెడ్డి వెంటనే స్పందించి అక్కడ స్థానిక బిజెపి నాయకులతో తనవంతుగా శ్రమదానం చేశారు బీజింగ్ పౌడర్ తెప్పించి తన స్వయంగా మురికి నీటిలో దిగి సమస్య కొంతైనా తగ్గించాలని ఉద్దేశంతో మురికినీటిలో బీచింగ్ పౌడర్ చల్లారు వెంటనే మున్సిపల్ కమిషనర్ కు ఫోన్ చేసి శాశ్వత పరిష్కారం చేయాలని తెలియజేశారు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గానీ స్థానిక ఎమ్మెల్యే కానీ ఇక్కడ అధికారులు ఎవరూ పట్టించుకోక పట్టించుకోకపోవడం దీనివల్ల విద్యార్థులకు లేనిపోని రోగాలు వస్తాయని విద్యార్థులు ఎంతో ఇబ్బంది పడుతున్న స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డి విద్యార్థులకు ఓటు బ్యాంకు ఎలాగో ఉండదు కదా అని సమస్యను పట్టించుకోవడంలేదు కానీ తాను మాత్రం జవహర్ నగర్ నా గుండెకాయ అని చెప్పుకొని తిరుగుతాడు ఎలక్షన్ వచ్చినప్పుడు డబ్బులు పడేసే ఓట్లు వస్తాయని ఉద్దేశంతో ఎటువంటి సమస్యను పట్టించుకోకపోవడం ప్రజలపై ఇంత నిర్లక్ష్యం ధోరణ ఎందుకు ఇప్పటికైనా ప్రజల సమస్యలు తీర్చాలంటూ లేదంటే ప్రజలు తిరగబడే రోజులు ఎంతో కాలం లేదని అన్నారు ఈ సమస్యపై స్థానిక బిజెపి నాయకులు రంగుల శంకర్ నేత, కుర్ర పుణ్యరాజు, మరాటి బాబు,వేపుల సన్నీ,ముచ్చర్ల యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి, మహేష్ గౌడ్, కోమాకుల రాజు, లక్ష్మీరెడ్డి, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# ఫలించిన పరమేశన్న కృషి..!

- మంత్రి ఆదేశాలతో జీహెచ్ఎంసీ చేతికి ఉప్పల్ రహదారి పనులు
- కమిషనర్ గ్రీన్ సిగ్నల్‌తో అతిత్వరలోనే ప్రారంభం కానున్న పనులు



**ఉప్పల్ -నవభూమి:** ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి కృషి ఫలించింది.ఫలితంగా అతిత్వరలోనే ఉప్పల్ రింగురోడ్డు- నల్లచెరువు వరకు రహదారి పనులు ప్రారంభం కానున్నాయి.ఉప్పల్‌లో వరంగల్ జాతీయ రహదారిపై వాహనదారుల,స్థానికుల కష్టాలు తీరనున్నాయి.మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశాలతో జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్ రహదారిని నిర్మించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.కారిడార్‌తో సంబంధం లేకుండా రోడ్డు నిర్మాణం, మరమ్మతు వంటి పనులను వెంటనే చేపట్టనున్నారు.ఉప్పల్ -నారపల్లి మధ్యలో చేపట్టిన ఎలివేటెడ్ కారిడార్ పనులతో ఉప్పల్‌లో వరంగల్ జాతీయ రహదారి అధ్వాన్నంగా మారింది. వర్షాకాలంలో వరద,బురద.. వేసవిలో దుమ్ము.చెలరేగుతుంది.ఇలాంటి పరిస్థితిలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి చేసిన కృషి ఫలించింది.ఉప్పల్‌లో వరంగల్ జాతీయ రహదారి నేషనల్ హైవేస్,ఆర్ అండ్ బీ కంట్రోల్‌లో ఉంది. ఏదైనా రోడ్డు అభివృద్ధి,మరమ్మతు పనులనే ఈ రెండు విభాగాలే చేపట్టాలి. ఎలివేటెడ్ కారిడార్ పనులు ముందుకు పోక..ఉప్పల్‌లో ఈ రెండు విభాగాలు ఎలాంటి పనులను చేపట్టకపోవడంతో రహదారి పరిస్థితి దుర్భరంగా ఉంది.ఇదే విషయాన్ని పరమేశ్వర్‌రెడ్డి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.ఆర్ అండ్ బీ, నేషనల్ హైవేఎస్ నుంచి ఎన్‌ఓసీ తీసుకొని ఈ పనులను జీహెచ్ఎంసీకి అప్పగించాలని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించడమే కాకుండా వెంటనే జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్‌కు, ఆర్ అండ్ బీ ఉన్నతాధికారి ధర్మారెడ్డికి మంత్రి ఫోన్‌లో ఇదే విషయాన్ని చెప్పారు.ఇద్దరూ కూడా సానుకూలంగా స్పందించడంతో అతిత్వరలోనే సమ్యకు పరిష్కారం లభించనుంది. పరమేశ్వర్‌రెడ్డి చూపిన చిన్న చొరవతో లక్షలాది మంది కష్టాలు తీరనున్నాయి.

# దుండిగల్ మున్సిపాలిటీ మౌలిక సదుపాయాల కోసం రూ.78 కోట్ల 34 లక్షల నిధులు మంజూరు

- సిఎం రేవంత్ రెడ్డికి, నియోజకవర్గ ఇంచార్జి మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబుకి ప్రత్యేక కృతజ్ఞతలు
- ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 12:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ కి మౌలిక సదుపాయాల కోసం 78 కోట్ల 34 లక్షలు నిధులు కేటాయించడం పై హర్షం వ్యక్తం చేస్తూసిఎం రేవంత్ రెడ్డి కి,ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన నియోజకవర్గ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డిఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ దుండిగల్ మున్సిపాలిటీ లోని గత కొని సంవత్సరాలుగా అభివృద్ధి నోచుకోని విధంగా బిఆర్ఎస్పార్టీపరిపాలించారు. కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అనేక సంక్షేమ పథకాలు అందజేస్తున్నారు అదేవిందంగా నియోజకవర్గంలోని దుందిగల్ మున్సిపాలిటీలో ప్రతి బస్తిలకి మౌలిక సదుపాయాలకు నిధులు మంజూర్ కావటం దుండిగల్ మున్సిపాలిటీ ప్రజలకు ఒక గొప్ప వరం అన్నారు ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి గ్రంథాలయ చైర్మన్ బొంగునూరు శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్ మైసి గారి శ్రీనివాస్, గాగిలాపూర్ మాజీ సర్పంచ్ బల్ రాజ్, శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముత్యం రెడ్డి, జక్కుల మల్లేష్ యాదవ్, సాదు యాదవ్, కుమార్ యాదవ్ పాల్గొన్నారు



## ఆర్టీసీ డిపోలో జ్ఞానమాల కార్యక్రమం





**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 12:** కుషాయిగూడ బస్సు డిపో వద్ద ప్రపంచ మేధావి భారతరత్న బడుగు బలహీన వర్గాల బ్రతుకు ప్రదాత డాక్టర్ భీమ్ రావు రాంజీ అంబేద్కర్ విగ్రహానికి 398 వ వారం జ్ఞానమాల మంగళవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ మహానుభావుడు జన్మించిన మంగళ వారాన్ని పురస్కరించుకొని నిర్వహించే ప్రతి మంగళవారం పూలమాల కార్యక్రమం 398 వ వారం అదేవిధంగా త్యాగమూర్తి రమాబాయి అంబేద్కర్ గారి విగ్రహానికి 18వ వారం పూలమాల వేసి ఆ పుణ్య దంపతులను స్మరించుకోవడం జరిగినది

**రాణిగంజ్ డిపోలో 216 జ్ఞానమాల**

ప్రతి మంగళవారం రాణిగంజ్ డిపోలో గల నవభారత నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత దేశ కార్మికుల తలరాతను మార్చిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి 216 వ వారం జ్ఞానమాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్సీ,ఎస్టీ, వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం జ్ఞాన పూలమాల యొక్క కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది బహుజన కార్మికులు ఏకమై కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరుగుతుంది గత 216 వ వారం పూలమాలము వేసిన వారు ఏ శ్రీధర్ డిపో మేనేజర్ జి ఆర్ అలీ సిఐ మొదలైన ఏం మొగిలి బి.నరేందర్ మిగతా కార్మికులు టి విజయ్ కుమార్ శ్రామిక్ మరియు జీవన్ శ్రామిక్ సుద్దాల సురేష్, గోపి మరియు వెయ్యడం జరిగినది వారం వారం ప్రతి ఒక్కరికి అవకాశం ఇవ్వడం జరుగుతుంది ప్రతి ఒక్కరు జ్ఞాన పూలమాల వేయవచ్చునని బహుజన శ్రామిక నాయకులు సుద్దాల సురేష్ తెలిపారు .

## గాంధీనగర్ ఇండస్ట్రీ రోల్ ఏరియా సర్వీస్ సోసైటి చైర్మన్‌గా పి స్వామి గౌడ్



**కుత్బుల్లాపూర్ -ఆగష్టు 12: (నవభూమి ప్రతినిధి)** గాంధీనగర్ ఇండస్ట్రియల్ ఏరియా సర్వీస్ సొసైటీకి చైర్మన్‌గా ఎన్నికైనటువంటి పి. స్వామి గౌడ్‌కి, రంగారెడ్డి నగర్ విజన్ కార్పొరేటర్ విజయ్ శేఖర్ గౌడ్ శుభాకాంక్షలు తెలియడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ నాయకులు కార్తీక్ గౌడ్, బాలు నేత ,సతీష్ గటోజి తదితరులు పాల్గొన్నారు



## ఉప్పల్ రహదారి పనులపై స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి..!

- రేపటి నుంచే పనులు చేపట్టాలని అధికారులకు ఆదేశం
- ఫలించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చొరవ
- సీఎంకు,మంత్రికి ధన్యవాదాలు తెలిపిన పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్ -నవభూమి:** ఉప్పల్‌లో ప్రధాన రోడ్డు సమస్య పరిష్కారం కానుంది. గుంతలు పడ్డ రహదారితో ప్రజల ఇబ్బందులు తొలగిపోనున్నాయి. రోడ్డు నిర్మాణం,అభివృద్ధి, మరమ్మతు పనుల విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ గా తీసుకోవడంతో ఈ సమస్యకు పరిష్కారం లభించింది. రేపటి నుంచే రోడ్డు పనులను సమన్వయంతో చేపట్టి సకాలంలో పూర్తి చేయాలని ఆర్ అండ్ బి, జీహెచ్ఎంసి అధికారులను సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశించారు. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి ఉప్పల్ రోడ్ విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి తీసుకెళ్లిన విషయం తెలిసిందే. వీరిద్దరూ కూడా సానుకూలంగా స్పందించారు. పరమేశ్వర్‌రెడ్డి సోమవారమే ఈ రోడ్డును జీహెచ్ఎంసీకి అప్పగించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కోరడంతో సానుకూలంగా స్పందించిన విషయం తెలిసిందే. మంత్రి వెంకటరెడ్డి ఆదేశాలతో జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్ రహదారిని నిర్మించేందుకు ఒకే చెప్పారు. మంగళవారం పరమేశ్వర్‌రెడ్డి ఆర్ అండ్ బీ చీఫ్ ధర్మారెడ్డిని సైతం కలిసి ఉప్పల్ రోడ్డు విషయాన్ని వివరించారు. ఎలివేటెడ్



కారిడార్‌తో సంబంధం లేకుండా రోడ్డు నిర్మాణం, అభివృద్ధి, మరమ్మతు పనులను వెంటనే చేపట్టాలని కోరారు. దీంతో ధర్మారెడ్డి సైతం పనులను చేపట్టేందుకు ఒకే చెప్పారు. ఉప్పల్ -నారపల్లి మధ్యలో చేపట్టిన ఎలివేటెడ్ కారిడార్ పనులతో ఉప్పల్‌లో వరంగల్ జాతీయ రహదారి అధ్వాన్నంగా మారింది. వర్షాకాలంలో వరద, బురద.. వేసవిలో దుమ్ము చెలరేగుతుంది. ఉప్పల్‌లో వరంగల్ జాతీయ రహదారి నేషనల్ హైవేస్, ఆర్ అండ్ బీ కంట్రోల్‌లో ఉంది. ఏదైనా రోడ్డు అభివృద్ధి, మరమ్మతు పనులనే ఈ రెండు విభాగాలే చేపట్టాలి. ఉప్పల్‌లో ఈ రెండు విభాగాలు ఎలాంటి పనులను చేపట్టకపోవడంతో రహదారి పరిస్థితి దుర్భరంగా ఉంది. ఇదే విషయాన్ని ముందుగా పరమేశ్వర్‌రెడ్డి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆర్ అండ్ బీ, నేషనల్ హైవేఎస్ నుంచి ఎన్‌ఓసీ తీసుకొని ఈ పనులను జీహెచ్ఎంసీకి అప్పగించాలని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించడమే కాకుండా వెంటనే జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్‌కు, ఆర్ అండ్ బీ ఉన్నతాధికారి ధర్మారెడ్డికి మంత్రి ఇదే విషయాన్ని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించడంతో ప్రభుత్వ యంత్రాంగం కదిలింది. పరమేశ్వర్‌రెడ్డి చూపిన చిన్న చొరవతో లక్షలాది మంది కష్టాలు తీరనున్నాయి. ఇలాంటి పరిస్థితిలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి చేసిన కృషి ఫలించింది.

## మహిళల ఆర్థిక సాధికారత కోసం సీఎం కృషి

- టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్
- శ్రీ హేమదుర్గ భవన్‌లో మహిళా కాంగ్రెస్ సమావేశంలో బండి ప్రసంగం
- స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి మహిళా కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని పిలుపు

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 23:** తెలంగాణలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్ తెలిపారు. మహిళా గ్రూపులను ఏకం చేసి, బలోపేతం చేస్తూ, ప్రత్యేక పథకాల ద్వారా మహిళల్లో ఆర్థిక సాధికారత సాధించాలనే సీఎం ధృఢ సంకల్పంతో ముందుకు వెళ్తున్నారని ఆయన పేర్కొన్నారు. మేడ్చల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు లక్ష్మీరాజనోళ్ల ఆధ్వర్యంలో మంగళవారం కూకట్పల్లి నియోజకవర్గంలోని కాంగ్రెస్ కార్యాలయం శ్రీ హేమదుర్గ భవన్‌లో మహిళా కాంగ్రెస్ సమావేశం జరిగింది. ఇందులో బండి రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, త్వరలో ఏర్పాటు కానున్న బూత్ కమిటీలు, ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు సంక్షేమ పథకాల అమలు తీరుపై చర్చించారు. పథకాలన్నీ ప్రజలకు సక్రమంగా చేరుతున్నాయా అనే విషయంలో మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు






పర్యవేక్షించాలని, వాటిని పేద ప్రజలకు అందేలా కృషి చేయాలని సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి మహిళా కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం కష్టపడితే పదవులు స్వయంగా వస్తాయని, తగిన గుర్తింపు, గౌరవం లభిస్తుందని చెప్పారు. సోషల్ మీడియాలో కూడా మహిళా కార్యకర్తలు చురుకుగా ఉండాలని సూచించారు. సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు లక్ష్మీదేవి, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి రజిత, రాష్ట్ర కార్యదర్శి రీనా, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు అందరిపై ఉండాలి

- మాజీమంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



**రంగారెడ్డి - ఆగష్టు 12: (నవభూమి ప్రతినిధి)** మహేశ్వరం నియోజకవర్గం రావిర్యాల గ్రామంలోని శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ తల్లి బోనాల పండుగ సందర్భంగా మాజీ మంత్రివర్యులు స్థానిక శాసనసభ్యులు సబితా ఇంద్ర రెడ్డి గారితో కలిసి ఎల్లమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శనం చేసుకొని వేద పండితులచే ఆశీర్వచనలు అందుకోవడం జరిగింది. గ్రామంలో అనిల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పలరాం బండి ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది



## ఎస్సి వర్గీకరణ, రోస్టర్ పాయింట్‌లో అన్యాయంపై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎం రామచంద్రరావుని కలిసిన మాల సంఘాల జేఏసీ నాయకులు



**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 12:** మాల సంఘాల జేఏసీ, మాల స్టూడెంట్ జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్రావు ను మంగళవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో కలిసి మాల జాతికి జరుగుతున్న అన్యాయంపై వివరించడం జరిగింది. ఎస్సి వర్గీకరణ, రోస్టర్ పాయింట్ లో జరిగిన అన్యాయంపై వివరించడం జరిగింది. దాని పై రాంచందర్రావు గారు సానుకూలంగా స్పందిస్తూ పార్టీలో చర్చించి గవర్నమెంట్ పై ఒత్తిడి తీసుకువస్తాం అలాగే న్యాయపరమైన సహాయం చేస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం లో మాల సంఘాల జేఏసీ చైర్మన్ మాందాల భాస్కర్, మాల స్టూడెంట్ జేఏసీ చైర్మన్ మాదాసు రాహుల్ రావు, చెరుకు రామ్ చందర్, బేరే బాలకిషన్, వీర స్వామి, నామ సైదులు, ప్రణయ్, అరుణ్, రేణు తదితరులు పాల్గొన్నారు

## సమస్యలను పరిష్కరించాలని కమీషనర్‌కు వినతిపత్రం అందజేసిన సిపిఎం నాయకులు






**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 12:(నవభూమి ప్రతినిధి)** బాచుపల్లి మండలం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ 25 డివిజన్లో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భాగంగా స్థానిక సమస్యలపై సర్వే చేయడం జరిగింది ఈ సర్వేలో వచ్చినటువంటి ప్రజా సమస్యలను ఈరోజు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం ఇవ్వటం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మేడ్చల్ జిల్లా కమిటీ సభ్యులు బాచుపల్లి మండల కార్యదర్శిబివెంకటరామయ్య పార్టీ మేడ్చల్ జిల్లా కమిటీ సభ్యులు సంతోష్ రాథోడ్ మండల కమిటీ సభ్యులు బాల వెంకటేశ్వరరావు ఎం చంద్రశేఖర్ప్రానికవెల్ఫేర్అసోసియేషన్ సభ్యులు 25వ డివిజన్లక్ష్మణరావు కుమారస్వామి కోటేశ్వరరావు రమేష్ కుమార్ విజయ్ కుమార్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

## మండలంలో ఎంపీడీవో విస్తృత పర్యటన

**టేకులపల్లి ఆగస్టు 12 నవభూమి ప్రతినిధి:** టేకులపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి బైరు మల్లేశ్వరి మండలంలోని గంగారం, లచ్చగూడెం, కిష్టారం, బర్లగూడెం, చింతోనిచలక, ముత్యాలంపాడు క్రాస్ రోడ్ పంచాయతీలను సందర్శించి, పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. ముందుగా చింతొనిచలక గ్రామపంచాయతీ పరిధిలోని గుత్తి కోయల ఆవాసమైన సర్వన బోడు గ్రామాన్ని సందర్శించి వారితో నీటి సమస్యలు, ఇతర సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు.

## మానస సరోవర్ ప్రాంత వరదనీటి సమస్య పరిష్కరించడానికి కృషి

### ■ మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి







**అల్వాల్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 12:** మానస సరోవ ర్ ప్రాంత కాలనీవాసుల వరదనీటి సమస్య పరిష్కరించడానికి కృషి చేస్తాం మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు . మంగళవారం వెంకటాపురం 135 డివిజన్‌లోని మానస సరోవర్ అపార్ట్మెంట్స్ కమలాలయ ఎన్‌క్లేవ్‌లో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్, జలమండలి, హైడ్రా అధికారులు, స్థానిక కార్పొరేటర్, కాలనీవాసులు, నాయకులతో కలిసి మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పర్యటించారు. మానస సరోవర్ విల్లాస్, వాసవి గ్రాండ్ విస్టా, ఎలిగెంట్ క్లౌ అపార్ట్మెంట్లలో సెల్లార్ లోతట్టు ప్రదేశాలలోకి ఎగువ ప్రాంతాల నుంచి నీరు చేరి, అపార్ట్మెంట్ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సీసీ రోడ్లు నిర్మించాలని స్థానికులు తెలియజేశారు. దీనిపై ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి అధికారులకు పంపు అవుట్‌లెట్ ఏర్పాటు చేయడం, స్ట్రామ్ వాటర్ డ్రెయిన్ నిర్మించడం, సర్‌ప్లస్ వాటర్ కోసం క్యాచ్‌పిట్‌లు ఏర్పాటు చేయడం వంటి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

అదేవిధంగా కమలాలయ ఎన్‌క్లేవ్‌లో కూడా లోతట్టు ప్రదేశాల్లో నీరు నిల్వ ఉండి సమస్యగా మారిందని, ఈ ప్రదేశం కంటోన్మెంట్, కూకట్పల్లి, మల్కాజ్గిరి నియోజకవర్గాల సరిహద్దులో ఉండడంతో సమస్య మరింత క్లిష్టతరం అవుతోందని గుర్తించారు. ఇక్కడ బాక్స్ డ్రెయిన్‌ను తాత్కాలికంగా పొడిగించి, వర్షపు నీరు సులభంగా డ్రైనేజీలోకి వెళ్లేలా స్ట్రామ్ వాటర్ డ్రెయినేజ్ నిర్మించాలి అని సూచించారు.కార్యక్రమంలో జలమండలి అధికారులు జనరల్ మేనేజర్ సునీల్, డీజీఎం సాంబయ్య, మేనేజర్ రమేష్, ఇంజనీరింగ్ అధికారులు డీఈ ప్రశాంతి, ఏఈ ఝాన్సీ, కంటోన్మెంట్ ఏఈ రాజేశ్వర్, హైడ్రా అధికారులు చంద్రశేఖర్, మునిరత్నం, స్థానిక కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ గౌడ్, మానస సరోవర్ అపార్ట్మెంట్ వాసులు మనీష్, యుగంధర్, కమలాలయ కాలనీ వాసులు వినోద్, అశోక్, రాజ్ కుమార్ రెడ్డి, అవధాని శర్మ, సూర్జిత్ సింగ్, అనిల్, హిమాన్షు, రమేష్ శర్మ, తిరుమలరావు, బిఆర్ఎస్ నాయకులు డోలి రమేష్, మేకల రాము యాదవ్, హేమంత్ పటేల్,మోసిన్, సురేష్ ,జమధర్, ముత్యాలు ,సోమయ్య, అరవింద్, ఫరీద్, స్థానిక కాలనీవాసులు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతి కాలనీలో ఓపెన్ జిమ్ పరికరాల ఏర్పాటుకు కృషి

### ■ మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి







**అల్వాల్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 12:** మల్కాజ్గిరి నియోజకవర్గ పరిధిలో అవకాశమున్న ప్రతి కాలనీ పార్కుల్లో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చెప్పారు . మంగళవారం అల్వాల్ డివిజన్‌లోని వేణుగోపాల్ నగర్ కాలనీ పార్క్‌లో .6 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన జిమ్ పరికరాలను మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి కాలనీవాసులు, బిఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, పౌరులు ఆరోగ్యవంతంగా, ఉత్సాహంగా ఉండేందుకు కాలనీల్లో పార్కులు, జిమ్ పరికరాలు వంటి సదుపాయాలు తప్పనిసరిగా ఉండాలని, ప్రతి కాలనీలో ఇలాంటి సదుపాయాలు అందుబాటులోకి తేవడానికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో అల్వాల్ సర్కిల్ అసిస్టెంట్ ఇంజనీర్ వరుణ్ దేవ్, స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, కాలనీవాసులు హిమాన్షు శేఖర్ సాహు, ఎల్. గోపాల్, ప్రభ, సరిత రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు తోట నరేందర్ రెడ్డి, డోలి రమేష్, మేకల రాము యాదవ్, శరణగిరి, యాదగిరి గౌడ్, హేమంత్ పవన్, ప్రశాంత్ రెడ్డి, రేవంత్ రెడ్డి, జావేద్, అరుణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టపగలే గర్జించిన పిస్తోళ్లు!






**(1వపేజీ తరువాయి)**వచ్చిన ఆరుగురు దొంగలు దోచుకున్న సొమ్ముతో తిరిగి వెళ్లిపోయారు. చందానగర్ నుండి అమీన్ పూర్ వైపు వెళ్లి అటు నుండి నర్సాపూర్ వైపు పారిపోయినట్టు పోలీసులు గుర్తించారు. ముఖానికి మాస్కులు పెట్టుకుని, హెల్మెట్లు ధరించి షోరూంలోకి చొరబడ్డ బందిపోటు దొంగలు సుమారు 20 నుండి 25 ఏళ్ల మధ్య వయస్సు కలిగి ఉండి హిందీలో మాట్లాడినట్టు ప్రత్యక్ష సాక్షులు చెప్పారు. దొంగలు ముంబాయి ప్రాంతానికి చెందిన మరాఠీ గ్యాంగ్ అయి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. బుల్లెట్ గాయమైన డిప్యూటీ మేనేజర్ కు పిఆర్కె హాస్పిటల్లో వైద్యులు శస్త్ర చికిత్స జరిపి దాన్ని బయటకు తీశారు. సైబరాబాద్ క్లూస్ టీం, ఫింగర్ ప్రింట్ బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని ఆధారాలు సేకరించారు. దోపిడీ దొంగలను పట్టుకోవడానికి సైబరాబాద్ సీపీ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ముమ్మర గాలింపు చర్యలకు ఆదేశించారు. చందానగర్ ఇన్స్పెక్టర్ ఎస్.విజయ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# బోనాల ఉత్సవాలో పాల్గొన్న మాజీ కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 12 (నవభూమి ప్రతినిధి)** డి పోచంపల్లి బి.చంద్రశేఖర్ రెడ్డి నగర్ లో శ్రీ ఎల్లమ్మ శ్రీ పోచమ్మ దేవస్థానం మూడవ వార్షికోత్సవంలో భాగంగా నిర్వహించిన బోనాల పండుగలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన  శ్రీశైలం గౌడ్కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని దుండిగల్ మున్సిపాలిటీ,డి పోచంపల్లి బి.చంద్రశేఖర్ రెడ్డి నగర్ లో శ్రీ ఎల్లమ్మ శ్రీ పోచమ్మ దేవస్థానం మూడవ వార్షికోత్సవంలో భాగంగా నిర్వహించిన బోనాల పండుగలో మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్  ముఖ్యతిథిగా పాల్గోని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం వేద పండితుల ఆశీర్వచనల మధ్య అమ్మవారికి హారతి సమర్పించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ గారు మాట్లాడుతూడి పోచంపల్లి బి.చంద్రశేఖర్ రెడ్డి నగర్ లోని శ్రీ ఎల్లమ్మ శ్రీ పోచమ్మ దేవస్థానం మూడవ వార్షికోత్సవంలో భాగంగా బోనాల పండుగలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. అమ్మవార్ల ఆశీస్సులు, దీవెనలు నియోజకవర్గం ప్రజలందరిపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రాము గౌడ్, బుచ్చిరెడ్డి,మాజీ కౌన్సిలర్ సాయి యాదవ్, వీరేశం యాదవ్, కృష్ణ, కృష్ణ, లింగం గౌడ్, ఆనంద్, సాయి, అశోక్, శ్రీను, జనార్దన్ గార్లతో పాటు భక్తులు పాల్గోన్నారు..

# లబ్ధిదారులకు సిఎం సహాయనిధి చెక్కులను అందజేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 12:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పలువురు పేదలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ చికిత్సకు సరిపడా స్థోమత లేక కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డిని సంప్రదించగా వెంటనే స్పందించి ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు  ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 60,000/- , ముఖ్యమంత్రి సహాయనిధి సిఎం ఆర్ ఎఫ్ మంజూరు చేయించి ఈరోజు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్  బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 125 డివిజన్ గాజులరామారం వాసులు లాకోటి విజేందర్కి రూ -60,000/-, ముహమ్మద్ ఇలియాస్కి రూ 18,500/-, యాస్మిన్ సుల్తానాకి  రూ .20,000/-, 130 డివిజన్ అంజి రెడ్డి బస్తి వాసులు తెల్ల రామకృష్ణకి రూ .27,000/-, 132 డివిజన్ రంగారెడ్డి వాసులు కావడి బల్ రెడ్డికి  రూ .30,000/- సిఎంఆర్ ఎం జూరి పత్రాలను చెక్కులు అందజేశారు. అనంతరం హన్మంతన్న మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని అలాగే అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముత్యం రెడ్డి, సంజీవ రెడ్డి, గాగిలాపూర్ మాజీ సర్పంచ్ బాల్ రాజ్, డివిజన్ అధ్యక్షులు ఎండి లాయక్, గణేష్, సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, గఫ్ఫార్, ఎండి నయీమ్, రహీమ్, ఖలీమ్,  హరి కిరణ్, కరణ్, నర్సింహా రెడ్డి, అజయ్ పాల్గొన్నారు





# కేపీహెచ్బీ కాలనీ పరిధిలో దొంగల బీభత్సం

- రిటైర్డ్ ఎమ్మార్వో ఇంట్లో రూ.2 లక్షల నగదు, 20 తులాల బంగారం దోపిడీ
- సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఏసీపీ రవికిరణ్రెడ్డి, సీఐ రాజశేఖర్రెడ్డి లు




**కూకట్ పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 23 :** కేపీహెచ్బీ పోలీస్స్టేషన్ పరిధిలో దొంగలు రాత్రి వేళ బీభత్సం సృష్టించారు. హౌసింగ్ బోర్డు కాలనీలోని ఏడవ ఫేసులో నివసిస్తున్న రిటైర్డ్ ఎమ్మార్వో నాగేశ్వరరావు ఇంట్లో చోరబడి, ఒంటరిగా ఉన్న వృద్ధులను లక్ష్యంగా చేసుకున్నారు. వారిని బెదిరించి నగదు, బంగారం అపహరించారు. పోలీసుల సమాచారం ప్రకారం, మంగళవారం అర్ధరాత్రి 1 గంట సమయంలో ముసుగుల తో ఉన్న ముగ్గురు దుండగులు డోర్ ను తొలగించి ఇంట్లోకి ప్రవేశించారు. ముందుగా వృద్ధుల నోరు మూసి, ఇంటి బయట ఒకరిని కాపలా పెట్టారు. హిందీలో మాట్లాడినట్లు





బాధితులు తెలిపారు. తమ వెంట తెచ్చుకున్న ఇనుపరాడ్లతో ఇనుప బీరువాను పగులగొట్టి రూ.2 లక్షల నగదు, 20 తులాల బంగారం దోచుకున్నారు. అదే సమయంలో పక్క ఇంట్లో కూడా దొంగతనం కు ప్రయత్నం చేశారు. ఇంటి ముందున్న తలుపు తొలగించే క్రమంలో వచ్చిన శబ్దాలను గమనించిన విద్యార్థిని లోపల వారిని అప్రమత్తం చేయడంతో, ఇంటి వారు అరిచారు. దీంతో దుండగులు అక్కడి నుంచి పరారయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. కూకట్ పల్లి ఏసీపీ రవికిరణ్రెడ్డి, కేపీహెచ్బీ సీఐ రాజశేఖర్రెడ్డి, డీఐ రవికుమార్ లతో కలిసి సంఘటనా స్థలాన్ని పరిశీలించి బాధితులను పరామర్శించారు. నిందితులను త్వరలోనే పట్టుకుని బాధితులకు న్యాయం చేస్తామని ఏసీపీ తెలిపారు. సీఐ రాజశేఖర్రెడ్డి నేతృత్వంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేసి దొంగల కోసం గాలింపు చర్యలు కొనసాగిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# హిందీ దళిత నవలలలో మానవ హక్కులు అంశంపై వడగాం గ్రామ వాసి రాహుల్కు ఓయూ డాక్టరేట్ పట్టా

**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 12:** నిర్మల్ జిల్లా తనూర్ మండలం కేంద్రంలోని వడగాం గ్రామానికి చెందిన మద్నూరే రాహుల్ కి ఉస్మానియా యూనివర్సిటీ పీహెచ్డీ పట్టా ప్రకటించింది. మద్నూరే రాహుల్ హిందీ విభాగాధిపతి ప్రొఫెసర్ వాగ్మారే మాయాదేవి పర్యవేక్షణలో "హిందీ దళిత నవలలలో మానవ హక్కులు" అనే అంశంపై విశ్లేషణాత్మక అధ్యయనం చేసి పీహెచ్డీ గ్రంథాన్ని సమర్పించగా యూనివర్సిటీ అధికారులు పరిశీలించి రాహుల్ కి డాక్టరేట్ పట్టాను ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన్ను ఉస్మానియా యూనివర్సిటీ అధికారులు, అధ్యాపకులు, పరిశోధన సహచరులు, బంధు మిత్రులు, గ్రామస్థులు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. తమ గ్రామానికి చెందిన రాహుల్ విద్యారంగంలో సాధించిన ప్రగతి పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆయన సాధించిన ఘనత ప్రతి గ్రామీణ యువకుడికి ప్రేరణగా నిలుస్తుందని కొనియాడారు.

ఈ సందర్భంగా డా. మద్నూరే రాహుల్ మాట్లాడుతూ "భారత రాజ్యాంగ నిర్మాత, అణగారిన ప్రజల ఆశాజ్యోతి డా. బాబాసాహెబ్ అంబేద్కర్ను స్ఫూర్తిగా తీసుకొని చదవడం వల్లనే నేను డాక్టరేట్ పట్టా సాధించగలిగాను. ఆయన ఆలోచనలు, పోరాటాల వలననే నాకు ఉన్నత విద్య అభ్యసించగలిగే అవకాశం లభించింది. ఆయనకు నా కృతజ్ఞతలు. జన్మనిచ్చిన తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, తన పరిశోధనలో అండగా నిలబడి సహాయ సహకారాలు అందించిన పరిశోధన మార్గదర్శకురాలు ప్రొఫెసర్ వాగ్మారే మాయాదేవి, అధ్యాపకులు సంగీత వ్యాస్, మిత్రులకు, సహచరులకు ధన్యవాదాలు. వందేళ్ల చరిత్ర కలిగిన ఉద్యమాల పురిటి గడ్డ, డా.బాబాసాహెబ్





అంబేద్కర్కు దేశంలోనే మొట్టమొదటి సారిగా గౌరవ డాక్టరేట్ ఇచ్చిన ఏకైక యూనివర్సిటీ ఉస్మానియా యూనివర్సిటీ. అలాంటి ప్రతిష్టాత్మక యూనివర్సిటీ నుండి నుంచి తాను డాక్టరేట్ పొందడం గర్వంగా ఉందన్నారు. ఈ విజయం మరింత మంది విద్యార్థులకు ప్రేరణ కావాలి. ప్రతిభ ఉన్న ప్రతి ఒక్కరికీ అవకాశాలు రావాలి. భవిష్యత్తులో సమాజ శ్రేయస్సు కోసం తన వంతుగా కృషి చేస్తాను. ఇంకా అవకాశాలు రాకుండా గ్రామ స్థాయిలోనే ఆగిపోయి విద్యకు దూరంగా ఉన్న వర్గాల విద్యార్థులు, యువత కోసం తన వంతుగా ప్రయత్నం చేస్తానని అన్నారు.

# ప్రజా శ్రేయస్సు కోసం పనిచెయ్యడమే నా లక్ష్యం :కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ - ఆగష్టు,12:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం షాపూర్ నగర్ మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద రోజువారి కార్యాచరణలో భాగంగా నియోజకవర్గం నుండి వివిధ సమస్యల పరిష్కారానికి వచ్చిన ప్రజలతో కలిసి వాళ్ళ సమస్యలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం నాయకులు,ప్రజల నుండి వచ్చిన ఆహ్వానాలు,వినతిపత్రాలు స్వీకరించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలంగౌడ్ మాట్లాడుతూని యోజకవర్గంలోని ఉన్న డివిజన్స్, మున్సిపాలిటీలో పెండింగ్ లో ఉన్న పనులు  నూతన పనుల మంజూరు కొరకు ఇంచార్జి మంత్రి  దృష్టికి తీసుకెళ్ళి వెంటనే స్పందించి నియోజకవర్గం అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమా పథకాలను అందరు సద్వినియోగపర్చుకోవాలని కోరారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో జిల్లా మెడికల్ అధికారులు ఆకస్మిక తనిఖీల వాళ్ళ ఆర్ఎపి పిఎంపిడాక్టర్లుఇబ్బందులుపడుతున్నారన్న



విషయం తెలుసుకొని సంబంధిత జిల్లా మెడికల్ అధికారులతో మాట్లాడి వాళ్ళ సమస్యను పరిష్కరించాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమం నియోజకవర్గం ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు పాల్గొన్నారు

# విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి: యుఎస్ఎఫ్ఐ




**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 12:(నవభూమి ప్రతినిధి** డ్రగ్స్ నిర్మూలిద్దాం యువత యొక్క బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దాం యుఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు చంద్రకాంత్ భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యుఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలిద్దాం యువత యొక్క బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దాం అనే కరపత్రాన్ని షాపూర్ నగర్ ఐటిఐ కాలేజ్ దగ్గర ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా యూఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు ఎం చంద్రకాంత్ మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ గంజాయి లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండి వారి లక్ష్యాలను అధిగమించే విధంగా కష్టపడాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. అదే విధంగా విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదిగి వారి కుటుంబానికి దేశానికి మంచి పేరు తీసుకొచ్చే విధంగా క్రమశిక్షణతో మంచిగా ఉండాలని అన్నారు. మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా రాబోయే రోజులలో ప్రతి ఒక్క విద్యాసంస్థలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని అదేవిధంగా విద్యార్థులను ప్రోత్సహించి మత్తు పదార్థాలకు దూరంగా ఉండే విధంగా తమ వంతుగా కార్యాచరణను తీసుకొని ప్రతి ఒక్క విద్యాసంస్థలలో డ్రగ్స్ వ్యతిరేకంగా కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా తమంత కృషి చేస్తామని ఈ సందర్భంగా అన్నారు.అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా డ్రగ్స్ పై ప్రతి ఒక్క జిల్లా కేంద్రంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పూర్తిస్థాయిలో పూర్తిస్థాయిలో ఎక్కడికి అక్కడ చెక్పోస్టులు ఏర్పాటు చేసి రాష్ట్రంలో డ్రగ్స్ నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలని ప్రతి ఒక్కరు ఈ డ్రగ్స్ పై యువత దూరంగా ఉండే విధంగా వివిధ కార్యక్రమాలు తీసుకోవాలని సినీ పరిశ్రమ కూడా తమవంతుగా వినూత్న రీతిలో డ్రగ్స్ వ్యతిరేకంగా కార్యక్రమాలు కూడా నిర్వహించి యువతనుమేల్కొల్పాలని అన్నారు. సినిమా థియేటర్లో కూడా సినిమా ఒక ఐదు నిమిషాల ముందు డ్రగ్స్ నియంత్రణపై యాడ్స్ రూపంలో సినిమా థియేటర్లో స్క్రీన్ పై ఒక ఐదు నిమిషాలు వీడియోని ప్రచురించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కృషి, రవి ,సంతు,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఓపెన్ నాలను పరిశీలించిన బిజెపి నాయకులు, కార్పొరేటర్ రావుల శేషగిరి

**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 12:(నవభూమి ప్రతినిధి)** నియోజక వర్గం గాజులరామారం డివిజన్ పరిధిలో మహాదేవపురం లో జిహెచ్ఎంసి అధికారులతో కలిసి ఓపెన్ నాల పనులను పరిశీలిస్తున్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ఈ కార్యక్రమంలో జగదీశ్వర్ రెడ్డి, ప్రెసిడెంట్ వెంకట్ రెడ్డిసిద్ధార్థ నాయుడు ప్రభాకర్ రెడ్డి సీతారాం ప్రసాదు, వెంకటేశ్వరరావు వెంకటరెడ్డి నవీనుప్రవీణ్వేణు,రంగారావు, సొసైటీ సభ్యులు కాలనీవాసులు పాల్గొన్నారు








# వినాయక చవితి భద్రతా ఏర్పాట్లపై బాలానగర్ పోలీసుల శాంతి సమావేశం

## ■ సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో నిర్వాహక కమిటీలకు ముందస్తు సూచనలు






**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 12:** వినాయక చవితి, నవరాత్రుల సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణకు బాలానగర్ పోలీసులు సిద్ధమయ్యారు. ఈ మేరకు సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో మంగళవారం ముందస్తు శాంతి సమావేశం నిర్వహించారు. మండపాల సంఖ్య పెరిగే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకొని, నిర్వాహక కమిటీలను ముందుగానే అప్రమత్తం చేశారు. సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ..పండుగలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా నిర్వాహకులు పోలీసుల సూచనలు పాటించాలని కోరారు. మండపాల ఎత్తు, పొడవు, వెడల్పు, విగ్రహాల పరిమాణాలను ముందుగానే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. విద్యుత్ పనులు అనుభవజ్ఞులైన ఇంజినీర్లచే చేయించాలన్నారు. షార్ట్ సర్క్యూట్‌లు, అగ్నిప్రమాదాల నివారణకు తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండపాల వద్ద నూనె దీపాలు వెలిగించినప్పుడు భద్రతా ఏర్పాట్లు తప్పనిసరిగా ఉండాలని కోరారు. పేలుడు పదార్థాలు, మత్తు పదార్థాలు, జూదం, డీజే సిస్టమ్‌లను వాడరాదన్నారు. సీసీటీవీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. డీఐ సక్రమ్ మాట్లాడుతూ ప్రజలు, మండపాల నిర్వాహకులు అందరూ కలిసి పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు. పోలీసులకు పూర్తిస్థాయి సహకారం అందించాలని కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ సమావేశంలో ఎస్ఐలు సరితా రెడ్డి, హాజీ మియా, వినోద్ కుమార్, ఏఎస్ఐ హనుమయ్యతో పాటు పోలీసులు, మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

# వ్యాపారంలో యువత రాణించాలి

## ■ మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి







**అల్వాల్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 12:** నేటి యువతరం ఉద్యోగాల వైపు కాకుండా తమ తమ పరిధిలోని వ్యాపారాలపై మొగ్గు చూపాలని మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు . మంగళవారం అల్వాల్ వెంకటాపురం లోని జగన్మాత దేవాలయం సమీపంలో "చాయ్ ముచ్చట్లు" హెూటల్‌ను మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ గౌడ్ , బీఆర్ఎస్ నందికంటి శ్రీధర్, లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హెూటల్ నిర్వాహకులు ప్రవీణ్, అభినయ్ లను అభినందిస్తూ, వారి వ్యాపారం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ప్రాంతీయ వ్యాపారాలను ప్రోత్సహించడం ద్వారా స్థానిక ఆర్థిక వృద్ధి సాధ్యమవుతుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్, కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ గౌడ్, మేకల రాము యాదవ్, డోలి రమేష్, డిల్లీ పరమేష్, పవన్, ప్రశాంత్ రెడ్డి, రేవంత్ రెడ్డి, సతీష్, హేమంత్ పటేల్, యాదగిరి గౌడ్, ప్రభాకర్ వినయ్, మల్కాజ్గిరి డివిజనల్ ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు దుంపల శరనగిరి, ప్రముఖ గాయకులు మాస్టర్ జీ నిర్వాహకుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బోయినపల్లి వ్యవసాయ మార్కెట్ పక్కన అంబేద్కర్ నగర్ వాసులకు శాశ్వత ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలి

## ■ మంత్రులను కోరిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్



**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 12:** బోయిన్ పల్లి మార్కెట్ యార్డు కు ఆనుకుని ఉన్న 8 ఎకరాల ప్రభుత్వ స్థలంలో ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి నియోజకవర్గం లోని నిరుపేద కుటుంబాలకు అందజేయాలని రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి,స్త్రీ శిశు సంక్షేమ శాఖామాత్యులు సీతక్క, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి ని మంగళవారం సెక్రటేరియట్ లో కలసి వినతి పత్రం అందజేసినట్లు కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్ తెలిపారు. మార్కెట్ యార్డ్ పక్కన గత కొన్ని నీళ్లు గా అంబేద్కర్ నగర్ బస్తి పేరు మీద పేదలు నివాసం అంటున్నారని అని చెప్పారు . వారికి శాశ్వత గృహ నిర్మాణం కింద ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని కోరినట్లు చెప్పారు. తన విజ్ఞప్తిని స్వీకరించిన మంత్రులు ,ఇళ్ళ నిర్మాణానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింద ని చేప్పారు

# క్రమశిక్షణతో విద్యనభ్యసిస్తే ఉజ్వల భవిష్యత్తు













**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 12:(నవభూమి ప్రతినిధి)** క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించడం ద్వారా ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని జీడిమెట్ల ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ సందీప్ కుమార్ అన్నారు వివేకానంద విద్యా మందిర్ హైస్కూల్లో మంగళవారం ఇన్వెస్ట్ చర్చదవి స్వీకరణ వేడుక ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల ట్రాఫిక్ ఎస్ఐ సందీప్ పాఠశాల కరస్పాండెంట్ ఎం సునీత ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన స్కూల్ హెడ్ బాయ్‌గా నిఖిల్, హెడ్ గర్ల్ గా మధు వర్షిని బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కరెస్పాండెంట్ యం.సునీత మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు పిల్లలు మానసిక అభివృద్ధి దోహద పడతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మందవ శ్రీనివాస్ గౌడ్,పి.లత అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు

# చేపల వేటకు వెళ్లి మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన నందిని

**ఎర్రుపాలెం, నవభూమి, ఆగస్టు12:** మండల పరిధిలోని బంజర గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు ఇటీవల మీనవోలు కట్టలేరు సమీపంలో చేపల వేటకు వెళ్లి మృత్యువాత పడిన కుటుంబాలను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని మంగళవారం పరామర్శించారు. కాంగ్రెస్ నాయకులతోకలిసి బంజరగ్రామా నికి వెళ్లి మృతిచెందిన మూడు కుటుంబా లను పరామర్శించి మృతి చెందిన వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. మృతిచెందినరాజు, కోటయ్య, సాయి కుటుంబసభ్యులుతమ కుటుంబా లకు న్యాయం జరిగేలా భట్టి విక్రమార్క దృష్టికి తీసుకు పోవాలని,అధికారంతో మాట్లాడి పరిహారం అందించాలని నందినమ్మను కోరారు.ఈ సందర్భంగా నందినమ్మ మృతులకుటుంబసభ్యులతో మాట్లాడుతూ ప్రభుత్వం నుండి పరిహారం అందించేందుకు కృషి చేస్తానని అన్ని విధాల వారి కుటుంబాలకి న్యాయం జరిగేలా అధికారులతో మాట్లాడుతానని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధా కర్ రెడ్డి,ఉపాధ్యక్షులు శ్రీనివాసరెడ్డి,అను మోలు కృష్ణారావు,వేజెండ్ల సాయికుమార్ ,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలుఉన్నారు.

# ముదిరాజ్ హక్కులకోసం కృషి చేసిన మహానేత స్వర్గీయ ఎర్రసత్యం

- హక్కులో కోసం ముదిరాజ్ సంఘాలు ఏకంకావాలి
- టీఎంపిఎస్ లోగోను ఆవిష్కరించిన నీలం మధు






**కుత్బుల్లాపూర్- 12:(నవభూమి ప్రతినిధి)** అన్ని ముదిరాజ్ సంఘాలు ఐక్యతతో ముందుకు సాగితేనే మన జాతి హక్కులు సాధించుకోవడం సాధ్యపడుతుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. మంగళవారం మేడ్చల్ జిల్లా పరిధిలోని కండ్లకోయ నిమ్మల కన్వెన్షన్ హాల్లో జరిగిన తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి టీఎంపీఎస్ ఆవిర్భావ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ముదిరాజ్ హక్కుల కోసం పోరాడిన మహానేత స్వర్గీయ ఎర్ర సత్యం వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ముదిరాజ్ సమాజానికి చెందిన పీహెచ్ డి పూర్తి చేసిన 25 మంది స్కాలర్స్ ను సత్కరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నీలం మధు మాట్లాడుతూ ముదిరాజ్ జాతి హక్కుల సాధనకు తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. మత్స్యకారుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా టిఎంపిఎస్ ను ఏర్పాటును తను స్వాగతిస్తున్నానని తెలిపారు . ముదిరాజ్ జాతి మనుగడ కోసం మన హక్కుల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సంఘాలన్నీ ఒకే తాటిపైకి వచ్చి ఉద్యమించేలా టీఎంపీఎస్ చొరవ తీసుకోవాలని సూచించారు. ఐక్యమత్యంతో ముందుకు సాగితేనే మనహక్కులనిసాధించుకోవచ్చన్నారు. అందుకు ప్రతి ముదిరాజ్ బిడ్డ కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. ఒకప్పుడు మన జాతి బిడ్డలు రాజకీయంగా ఎదగకుండా కుట్రలు చేశారని ఆ కుట్రలను ఛేదించుకుని మనం రాజకీయంగా ఎదగాలన్నారు. తెలంగాణ రాష్ట్ర జనాభాలో మెజార్టీగా ఉన్న ముదిరాజులు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటి ఎంపీటీసీలుగా, జడ్పిటిసిలుగా, సర్పంచులు గా రాణించాలన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల నాటికి పది నుంచి 15 మంది ఎంపీలుగా ఎమ్మెల్యేలుగా మన జాతి బిడ్డలు పోటీ చేసేలా ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలన్నారు. మన హక్కుల సాధన తో పాటు రాజకీయంగా మన జాతి బిడ్డలు రాణించాలంటే రాజకీయ జేఏసీగా ఏర్పడాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అందుకు మన జాతి మేధావులతో పాటు అన్ని సంఘాలతో కలిసి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించుకుని అందరి సలహాలు సూచనలతో ముందుకు సాగుదామని తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కామారెడ్డి డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ మన ముదిరాజ్ కులాన్ని బీసీడీ నుంచి బీసీఎ ఎలోకి మార్చుతామని స్పష్టమైన హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. తెలంగాణను పాలించిన గత ముఖ్యమంత్రి ఎన్నడు మన ముదిరాజుల అభ్యున్నతి కోసం మన హక్కుల కోసం ఏనాడు మాట్లాడలేదని ఎద్దేవా చేశారు. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిసారి మన ముదిరాజుల అభ్యున్నతి కోసం కృషి చేయడమే కాకుండా మన బిడ్డలకు రాజకీయ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నాడని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మద్దతుతో మన ప్రధాన డిమాండ్ అయిన బీసీ డీ నుంచి బీసీ ఏ లోకి మార్చే ప్రక్రియ ను ప్రారంభించేందుకు కృషి చేస్తానన్నారు. అందుకుగాను త్వరలో మన జాతి మేధావులు, వ్యాపారులు, సంఘాలతో కలిసి ముఖ్యమంత్రిని కలుద్దామని విజ్ఞప్తి చేశారు. గీత కార్మికులలో 50 ఏళ్లు దాటిన వారికి ఇస్తున్న పెన్షన్ మాదిరిగానే మత్స్యకారులకు పెన్షన్ సౌకర్యం కల్పించేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి మత్స్యకారులకు పెన్షన్ అందించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.గుండ్ల పోచంపల్లి నుండి భారీ ఎత్తున కార్యకర్తలు తరలింపు టి ఎన్ పి ఎస్ ఆవిర్భావ సభకు గుండ్లపోచంపల్లి నుండి భారీ ఎత్తున ముదిరాజులు తరలి వెళ్లారు. రాజేంద్ర ముదిరాజ్, సాగర బోయిన మల్లేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో శ్రీకాంత్ ముదిరాజ్, శివ ముదిరాజ్, కిషోర్ ముదిరాజ్, ఉదయ్ ముదిరాజ్, భాస్కర ముదిరాజ్, చందు ముదిరాజ్, అరుణ్ ముదిరాజ్, నవీన్ ముదిరాజ్, సంతోష్ ముదిరాజ్, అమర్ ముదిరాజ్ పాల్గొన్నారు.శ్రీరంగవరం నుండి మేడ్చల్ జిల్లా శ్రీరంగవరం నుండి ఆ గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు జిన్నారం కృష్ణ, పి సి ఎస్ డైరెక్టర్, జీడిపల్లి భూపాల్ ముదిరాజ్, బుల్లి యాదగిరి ముదిరాజ్, తలారి ప్రవీణ్ ముదిరాజ్, మురళి ముదిరాజులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలు నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- మేడ్చల మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి







**మేడ్చల్ (నవభూమిబ్యూరో)** హైదరాబాద్ లో రాబోయే 3 రోజులలు, అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలకు అనుగుణంగా హైదరాబాద్ లోని ఉత్తర ప్రాంతాలు మేడ్చల్ జిల్లా, సైబరాబాద్ ప్రాంతం మొదలైనవి) ఎక్కువగా ప్రభావితమయ్యే అవకాశం ఉందని మేడ్చల మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు. హైదరాబాద్ లోని ఇతర ప్రాంతాలలో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు . 10 నుండి15 సెం.మీ కంటే ఎక్కువ, కొన్ని చోట్ల 20 సెం.మీ వరకు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని రాబోయే 3 రోజులు వాహనాల రాకపోకలను తగ్గించుకోవాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు చాలా జాగ్రత్తగా ఉండాలని, వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలనికలెక్టర్సూచించారు

**విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలి:**

**జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప**

మీ కలలను నిజం చేసుకొని బంగారు భవిష్యత్తును నిర్మించుకోవడం మీ చేతుల్లోనే ఉందని, మీరు లక్ష్యాన్ని ఏర్పరచుకొని అందుకు క్రమశిక్షణ, ప్రణాళిక బద్ధంగా కార్యచరణతో బాగా కష్టపడుతూ ఇష్టంగా చదివి సాధించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా విద్యార్థులకు బోధించారు. మంగళవారం మేడ్చల్ మండలం కిష్టాపూర్ లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కాలేజీని అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ మీ కలలను నిజం చేసుకొని బంగారు భవిష్యత్తును నిర్మించుకోవడానికి మీరు బాగా కష్టపడి చదవాలని, అందుకు అవసరమైన అన్ని విధాల సహాయ సహకారాలు ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. వారి సబ్జెక్టుల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకొని, వారికి అవసరమైన మార్గనిర్దేశ సూచనలు తెలిపారు. రెసిడెన్షియల్ స్కూల్, కాలేజీలో మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని విద్యార్థులను అడిగారు, విద్యార్థులు స్పందిస్తూ కంప్యూటర్లు, ల్యాబ్ కావాలని తెలుపగా, అదనపు కలెక్టరు తప్పకుండా సమకూరుస్తామని తెలిపారు. స్కూల్, కాలేజీ మొత్తం ఎంత మంది విద్యార్థులున్నారని, అన్ని సౌకర్యాలు ఉన్నాయా ఏమైనా మరమ్మత్తులు అవసరమా అని అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం అల్పాహారం, మధ్యాహ్న%%, రాత్రి భోజనం, స్నాక్స్ అందిస్తున్నారా అని అదనపు కలెక్టరు విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి వినోద్ కుమార్, ప్రిన్సిపల్, తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సమస్యల పరిష్కారానికి కృషి

### ఇన్చార్జి కొలను హనుమంత్ రెడ్డి





**కుత్బుల్లాపూర్ -ఆగష్టు 12:(నవభూమి ప్రతినిధి)** దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని బహదురుపల్లి డబల్ బెడ్ రూమ్స్ చౌకదారుల దుకాణం మంజూరు కానున్న సందర్భంగా డబల్ బెడ్ రూమ్ వాసులు ఏర్పాటు చేసిన సమావేశకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్నా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి .అనంతరం హన్మంతన్న తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న చౌక దారుల దుకాణంలో పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ పథకాన్ని అమలు చేసిన సిఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రమంతా శ్రీకారం చుడుతున్న సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం డబల్ బెడ్ రూమ్ వాసులు అంగన్‌వాడీ కేంద్రం, ప్రభుత్వ పాఠశాల లో తీవ్ర నీటి కొరత ఏర్పడింది అంటూ హన్మంత్ రెడ్డి కీవినతి పత్రం అందజేసి వారి దృష్టికి తీసుకురాగా అనంతరం హనుమంత్ రెడ్డి వారి సమ్యస పై సానుకూలంగా స్పందించి పై అధికారులతో మాట్లాడి సమస్యని త్వరగా పరిష్కరిస్తానని తెలిపారు .వినాయక నగర్ కాలనీ లో మౌలిక సదుపాయాలు సరిగా లేకపోవడంతో ప్రజలు తీవ్రఇబ్బందికి గురవుతున్నారని కాలనీ వాసులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి దృషిటికి రాగ సనుకూలంగా స్పందించి సదురు కమీషనర్ అధికారులతో మాట్లాడి త్వరలో పూర్తి చేయాలనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, నర్సింహా, రాజయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముత్యం రెడ్డి, కాలనీ అధ్యక్షులు సలీమ్, కుమార్ యాదవ్, వేణు, సాధు యాదవ్, పరశురామ్ గౌడ్ , నాగరాజు, శ్రీనివాస్ చారి, గురువా రెడ్డి, జక్కుల మల్లేష్ యాదవ్, నర్సింగం శ్రవణ్ కుమార్, రాహుల్ , మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

## పిస్తాహౌజ్ రెస్టారెంట్లపై ఫుడ్‌సేఫ్టీ అధికారుల కొరడా

**హైదరాబాద్: ఆగష్టు 12(నవభూమి ప్రతినిధి)** నగరంలోని పిస్తాహౌజ్ రెస్టారెంట్లపై ఫుడ్‌సేఫ్టీ అధికారులు కొరడా ఝులిపించారు. నగరంలో ఉన్న 25 పిస్తాహౌజ్ రెస్టారెంట్లలో అధికారులు తనిఖీలు చేశారు. 23 రెస్టారెంట్లలో నుంచి శాంపిల్స్ సేకరించినట్లు తెలిపారు. పిస్తాహౌజ్ రెస్టారెంట్లు ఫుడ్‌సేఫ్టీ నిబంధనలు పాటించట్లేదని అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పిస్తాహౌజ్ రెస్టారెంట్లలో కిచెన్ పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నట్లు గుర్తించినట్లు అధికారులు పేర్కొన్నారు. కిచెన్‌లో ఎలుకలు, బొద్దింకలు, ఈగలు తిరుగుతున్నాయని మండిపడ్డారు. నాన్‌వెజ్ వంటకాల్లో సింథటిక్ ఫుడ్ కలర్స్‌ను రెస్టారెంట్ల నిర్వాహకులు వాడుతున్నట్లు గుర్తించినట్లు చెప్పారు. తుప్పు పట్టిన ఫ్రిడ్జ్‌లో నాన్‌వెజ్ స్టోర్ చేస్తున్నారని తెలిపారు. తుప్పు పట్టిన కత్తులతో కూరగాయలు కటింగ్ చేస్తున్నట్లు వివరించారు. ఫుడ్ సేఫ్టీ నిబంధనలు పాటించని రెస్టారెంట్లకు నోటీసులు జారీ చేసినట్లు అధికారులు వెల్లడించారు. నగరంలో ఏ రెస్టారెంట్ అయిన ఫుడ్‌సేఫ్టీ నిబంధనలు ఉల్లంఘిస్తే.. కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. నగరంలో తాము ఆకస్మిక తనిఖీలు చేపడుతున్నామని.. నగరంలోని రెస్టారెంట్లపైన ఎప్పుడైనా తనిఖీలు జరగొచ్చని పేర్కొన్నారు.




# స్వాతంత్ర్య సమరయోధుల ఆశయసాధనకై ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**మేడ్చల్, ఆగస్టు 12:(నవభూమి ప్రతినిధి)** దేశ స్వాతంత్ర్యం కోసం తమ జీవితాలను త్యాగం చేసిన మహనీయులను ఎప్పటికీ మర్చిపోకూడదని, వారి ఆశయాలను కొనసాగించి దేశాభివృద్ధికి కృషి చేయాలని బీజేపీ మున్సిపల్ అధ్యక్షురాలు జెల్లీ శైలజ హరినాథ్ పిలుపునిచ్చారు. మంగళవారం మేడ్చల్ మున్సిపల్ మహిళా మోర్చా నాయకులు మాట్లాడుతూ 1947లో స్వాతంత్ర్యాన్ని సాధించడానికి పోరాడిన సమరయోధుల త్యాగాలను స్మరిస్తూ, వారి కృషి ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛాయుతమైన జీవితాన్ని అనుభవిస్తున్నామని ప్రజలకు తెలియజేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని గిర్మాపూర్ మరియు రాయిలాపూర్ గ్రామాలలో బీజేపీ కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు. గిర్మాపూర్‌లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని, రాయిలాపూర్‌లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని మహిళా మోర్చా సభ్యులు ఇతర నాయకులు శుభ్రం చేసి, పూలమాలలువేసిఅలంకరించారు. అనంతరం దేశభక్తిని చాటుకుంటూ దీపాలు వెలిగించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలు ప్రజలలో జాతీయ భావాన్ని, దేశభక్తిని పెంపొందించే దిశగా సాగాయని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షురాలు జెల్లీ శైలజ హరినాథ్, మాజీ మున్సిపల్ అధ్యక్షులు కొండం ఆంజనేయులు, మున్సిపల్ ప్రధాన కార్యదర్శులు జాకట ప్రేమ్ దాస్, వంశీ విజయ్, కార్యదర్శులు విష్ణు మూర్తి, బొక్క సురేందర్ రెడ్డి, డి.సాయి కుమార్, బీజేపీ సీనియర్ నాయకులు చిర్ల సత్యనారాయణ, మహిళా నాయకులు తోట అనిత, శోభారాణి, పుష్ప మల్లారెడ్డి, బీజేపీ



నాయకులు వంశీధర్ రెడ్డి, రాఘవ రెడ్డి, అవినాష్ చారి, అనిల్ రెడ్డి, మల్లారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గౌలికర్ మహేష్, శ్రీపాల్ రెడ్డి, కేశవా రెడ్డి, కనుగంటి భరత్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.కండ్ల కోయలో.గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ కండ్లకోయ్య ప్రాంతంలో బిజెపి కార్యకర్తలు అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు రాజ్యాంగాన్ని గుర్తు చేసుకుంటూ బడుగు బలహీన వర్గాల ఉన్నతికి తోడ్పడే విధంగా రాజ్యాంగం రచించిన అంబేద్కర్ కు నివాళులు అర్పిస్తూస్మరించు కున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు విక్రం రెడ్డి తో పాటు జిల్లా నాయకులు సముద్రాల కృష్ణ గౌడ్ మల్లికార్జున్, సముద్రాల హంసరాణి, స్థానిక మున్సిపల్ అధ్యక్షులు కావేరి శ్రీధర్ కార్యదర్శులు వై బాలకృష్ణ సత్యనారాయణ అర్జున్ బాబు మల్లేష్ బాలకృష్ణ వెంకటేష్ శ్రీనివాస్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాలేజీ బస్సు ఫీజు కట్టలేదని విద్యార్థులను బస్సు ఎక్కనివ్వని వైనం

- విద్యార్థుల తల్లిదండ్రుల ఆందోళన
- వరుస ఘటనలతో విమర్శలను ఎదుర్కొంటున్న సీఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాల
- వివాదాలకు నిలయంగా మారిందని సిఎంఆర్ టెక్నికల్ క్యాంపస్



**మేడ్చల్- ఆగష్టు 12(నవభూమి ప్రతినిధి)** ఫీజు కట్టలేదని విద్యార్థులను బస్సు ఎక్కనివ్వకుండా కాలేజీ వద్ద వదిలేసి వెళ్లిపోయిన ఘటన సీఎంఆర్ టెక్నికల్ క్యాంపస్ లచోటుచేసుకుంది. ఇంటికి వెళ్లేందుకు విద్యార్థుల వద్ద డబ్బులు లేకపోవడంతో రింగ్ రోడ్డు పైన విద్యార్థులు వాహనదారుల ను లిఫ్ట్ అడుగుతూ కనిపించిన దృశ్యం ఆందోళన కలిగించింది. రాత్రి 8 గంటల వరకు విద్యార్థులు ఇంటికి రాకపోయే సరికి తల్లిదండ్రులు ఆందోళన చెందారు. ఈ ఘటనపై కళాశాల యాజమాన్యంపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సీఎంఆర్ టెక్నికల్ క్యాంపస్ నిరంతరం వివాదాలతో వార్తల్లో నిలుస్తున్న కళాశాల వ్యవహారంలో ఎలాంటి మార్పు రావడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. మొన్నటికి మొన్న విద్యార్థులు బాత్రూంలో స్నానాలు చేస్తుండగా ఫోటోలు తీశారు అంటూ వివాదం చెలరేగింది. ఈ ఘటన మరువక ముందే విద్యార్థులు బస్ ఫీజులు చెల్లించలేదు అంటూ విద్యార్థులను కాలేజీ వద్ద వదిలేసి వెళ్లిపోవడంపైవిమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మేడ్చల్ జిల్లా కండ్లకోయలోని సీఎంఆర్ టెక్నికల్ క్యాంపస్ లో సంగారెడ్డికి చెందిన పలువురు విద్యార్థులు ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరం చదువుతారు. ఉదయం యధావిధిగా ఇంటి వద్ద నుండి



విద్యార్థులను కళాశాల తీసుకొచ్చి తిరిగి సాయంత్రం ఇంటికి వెళ్లేందుకు బస్సు వద్దకు రాగా మీరు బస్ ఫీజు చెల్లించలేదు.. బస్సు ఎక్కాదు అంటూ విద్యార్థులను అక్కడే వదిలేసి బస్సు వెళ్లిపోవడంతో విద్యార్థులు ఏం చేయాలో తోచక ఇంటికి వెళ్లేందుకు బస్ చార్జీలు లేక ఓ ఆర్ ఆర్ పై వాహనాలను లిఫ్ట్కోసం ప్రయత్నించారు రాత్రి 8 గంటల వరకు విద్యార్థులు ఇంటికి రాకపోవడంతో ఆందోళన విద్యార్థులు రాత్రి 8 గంటలైనా ఇంటికి రాకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. మొదటి సంవత్సరంలో బస్సు ఫీజులను సెప్టెంబర్ లో చెల్లించామని, మళ్లీ ద్వితీయ సంవత్సరం సెప్టెంబర్ లో బస్సు ఫీజు చెల్లించాల్సి ఉందని, ఫీజు చెల్లించేందుకు ఇంకా సమయం ఉన్నప్పటికీ, బస్సు ఫీజు కట్టలేదు అంటూ బస్సు ఎక్కనివ్వకుండా అడ్డుకున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులు ఇంటికి వచ్చే సమయంలో జరగరానిది ఏమైనా జరుగుతే ఎవరు బాధ్యులు అంటూ విద్యార్థులు తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. ఫీజు చెల్లించని పక్షంలో ఇంటి వద్ద నుండి విద్యార్థులను తీసుకెళ్లొద్దని, ఇంటి వద్ద నుండి తీసుకెళ్లి కళాశాల వదిలేయడం ఏంటి అంటూవిద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. ఫోన్లు ఎత్తని కళాశాల సిబ్బందివిద్యార్థులను బస్సు ఎక్కనివ్వకుండా అడ్డుకోవడంపై వివరణ కోరేందుకు సీఎంఆర్ టెక్నికల్ క్యాంపస్ హెచ్ ఓ డి తో పాటు బస్సు ఇంచార్జ్ కి పలుమార్లు ఫోన్లు చేసిన ఎత్తని పరిస్థితి. చివరకు హెచ్ ఓ డి మురళి ఫోన్ కు రెస్పాండ్ అయి విద్యార్థులను బస్సుఎక్కనియ్యకుండా అడ్డుకోవడం విషయం నా దృష్టికి రాలేదని తాను విచారణ చేసి విషయం తెలుపుతానని పేర్కొన్నారు. ఇదేవిధంగా బస్సు ఇంచార్జ్ కి పలుమార్లు ఫోన్ చేయగా ఫోన్ ఎత్తి బస్సు ఫీజు కట్టండి బాయ్స్ మాత్రమే బస్సు ఎక్కనివ్వలేదని, బాయ్స్ కాబట్టి ఏదో విధంగా ఇంటికి చేరుకుంటారు అంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు. బస్సులో కాకుండా ఇంటికి వెళ్లే దారిలో విద్యార్థులకు జరగరానిది ఏదైనా జరుగుతే ఎవరు బాధ్యులు అని సమాధానం చెప్పలేకపోయారు.

# తెలంగాణ ఎనిమీ ప్రాపర్టీస్ కేసుల పురోగతిపై దృష్టి : బండి సంజయ్



**హైదరాబాద్: ఆగష్టు 12(నవభూమి ప్రతినిధి)** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తన కార్యాలయంలో పునరావాస విభాగం సీనియర్ అధికారులు, ఇండియాలో శత్రు ఆస్తుల సంరక్షక( అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. దేశవ్యాప్తంగా స్వాతంత్ర్య సమరయోధుల పెన్షన్లు, శత్రు ఆస్తుల ఆర్థికీకరణ, శరణార్థుల పునరావాసలపై అధికారులు కేంద్ర మంత్రికి సమగ్ర నివేదిక అందజేశారు. స్వాతంత్ర్య సమరయోధుల పెన్షన్ కేసులను ఈ నెలాఖరులోపు పరిష్కరించాలని బండి సంజయ్ అధికారులను ఆదేశించారు. దేశవ్యాప్తంగా 12,800 శత్రు ఆస్తులున్నాయని అధికారులు కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు వివరించారు. 600లకుపైగా ఎనిమీ ప్రాపర్టీస్ వేలం దశలో ఉన్నాయని తెలిపారు. ఎనిమీ ప్రాపర్టీస్ వేలం ద్వారా సర్కార్‌కు రూ.107 కోట్ల ఆదాయం వచ్చిందని పేర్కొన్నారు. పెండింగ్ ఫైళ్లను వేగంగా క్లియర్ చేసిన అధికారులను బండి సంజయ్ అభినందించారు. ఫ్రీడం ఫైటర్స్ పెన్షన్ కేసులను పరిష్కరించి, శత్రు ఆస్తులపై తక్షణమే సర్వే చేయించాలని ఆయన అధికారులకు సూచించారు. తెలంగాణలోని ఎనిమీ ప్రాపర్టీస్ కేసుల పురోగతిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. దేశవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న శత్రు ఆస్తుల(ఎనిమీ ప్రాపర్టీస్) సమస్యలను పరిష్కరించేందుకు సర్వేను వేగవంతం చేయాలని ఆయన చెప్పుకొచ్చారు.

# బీసీ గర్జన సభను మరోసారి వాయిదా వేసిన బీఆర్ఎస్



**హైదరాబాద్: ఆగష్టు 12(నవభూమి ప్రతినిధి)** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలనే ఉద్దేశ్యంతో బీఆర్ఎస్ పార్టీ కథన భేరి పేరిట నిర్వహించ తలపెట్టిన బీసీ గర్జన సభను మరోసారి వాయిదా వేసింది. భారీ వర్ష సూచన నేపథ్యంలో కరీంనగర్ వేదికగా నిర్వహించ తలపెట్టిన ఈ భారీ బహిరంగ సభను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు కరీంనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నేత గంగుల కమలాకర్.. తన ఎక్స్ ఖాతా వేదికగా ఈ ప్రకటన చేశారు. భారీ వర్ష సూచన కారణంగానే ఈ సభను వాయిదా వేసినట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నాయని.. అందులో భాగంగా ఆగస్ట్ 14, 15, 16, 17 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ ఇప్పటికే సూచించిందని వివరించారు. ఈ క్రమంలో ఈ కథన భేరి సభను వాయిదా వేసినట్లు తెలిపారు. అయితే వాతావరణం అనుకూలించిన తర్వాత ఈ సభను నిర్వహించాలని పార్టీ అగ్రనాయకత్వం భావిస్తుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఈ కథనభేరి సభను మళ్లీ ఎప్పుడు నిర్వహించనున్నది మరికొద్ది రోజుల్లో నిర్ణయించి.. ప్రకటిస్తామని మంత్రి గంగుల కమలాకర్ పేర్కొన్నారు. ఈ విషయాన్ని పార్టీ నేతలు, కార్యకర్తలు గమనించాలని సూచించారు. అసలు అయితే ఆగస్ట్ 8వ తేదీన కరీంనగర్ వేదికగా ఈ కథన భేరీ సభ నిర్వహించాలని బీఆర్ఎస్ పార్టీ నాయకత్వం తొలుత నిర్ణయించింది. కానీ ఎందుకో.. ఈ సభను ఆగస్ట్ 14వ తేదీకి వాయిదా వేసినట్లు ప్రకటించింది. కానీ భారీ వర్షాల నేపథ్యంలో ఈ సభను మరోసారి వాయిదా వేశారు. ఈ సభ ఏర్పాటుపై వాయిదాల పర్వం కొనసాగడానికి వెనుక ఉన్న కారణాలు ఏమై ఉంటాయనే ఒక చర్చ అయితే రాజకీయ వర్గాల్లో బలంగా సాగుతోంది.

# సృష్టిలో మరో దారుణం.. ఇలా వెలుగులోకి..

**హైదరాబాద్: ఆగష్టు 12(నవభూమి ప్రతినిధి)** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన సృష్టి ఫెర్టిలిటీ కేసు వ్యవహారంలో మరో ట్విస్ట్ చోటు చేసుకుంది. ఈ కేసులో విచారణ జరుపుతున్న పోలీసులకు రోజుకోక్క క్లూ దొరుకుతుంది. తాజాగా ఈ సృష్టి ఫెర్టిలిటీ కేసులో మరో భారీ ట్విస్ట్ చోటు చేసుకుంది. పోలీసుల దర్యాప్తులో ఆది కాస్తా బహిర్గతమైంది. నమత్ర అనేది ఆమె నిజమైన పేరు కాదని తేటతెల్లమైంది. ఆమె అసలు పేరు అట్లూరి నీరజ అని స్పష్టమైనట్లు సమాచారం. కానీ డాక్టర్ నమ్రత పేరుతో అట్లూరి నీరజ ఈ ఐవీఎఫ్, సరోగసి వ్యవహారాలన్నీ నడిపిందని పోలీసుల దర్యాప్తులో స్పష్టమైంది.

# హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## ■ కంటోన్మెంట్ బోర్డ్ సివిల్ నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మదా మల్లికార్జున్







**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, ఆగష్టు 12:** హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కంటైన్మెంట్ బోర్డ్ సివిల్ నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మదా మల్లికార్జున్ పిలుపునిచ్చారు .సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం మడ్ ఫోర్డు హకి గ్రౌండ్ సమీపంలో నిర్వహించిన హర్ ఘర్ తిరంగ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కంటోన్మెంట్ బోర్డ్ నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద మల్లికార్జున్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బానుక నర్మద గారు మాట్లాడుతూ మన దేశ జాతీయ పతాకం త్రివర్ణ పతాకం స్వాతంత్ర్యానికి, గౌరవానికి, దేశభక్తికి ప్రతీక. ప్రభుత్వం ప్రారంభించిన “హర ఘర్ తిరంగా” ఉద్యమం మనందరిలో దేశభక్తిని రేకెత్తించే గొప్ప కార్యక్రమం. ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసేలా మనల్ని ప్రోత్సహించే ఈ ఉద్యమం, దేశానికి మనం చెందిందిగా భావించే విధంగా రూపొందించబడింది. ఈ కార్యక్రమం ద్వారా, ప్రజలు దేశపతాకాన్ని తమ వ్యక్తిగత జీవితంలో భాగంగా గుర్తించడమే కాకుండా, జాతీయ గౌరవాన్ని పంచుకుంటుం దన్నారు. ఇది ఒక సామూహిక సంఘీభావం మన భారతదేశాన్ని గొప్పగా నిలబెట్టే ప్రయత్నం. ఇక మన బాధ్యత, త్రివర్ణ పతాకాన్ని గౌరవంగా ఎగురవేస్తె కాదు, దాని వెనుక ఉన్న త్యాగాల్ని గుర్తుచేసుకోవడం దేశ పౌరులందరికీ అవసరమని చెప్పారు. స్వాతంత్ర్య యోధుల పోరాటాన్ని, మన రాజ్యాంగాన్ని, మన ప్రజాస్వామ్యాన్ని గౌరవించాలి. మనం అందరం కలిసి “హర ఘర్ తిరంగా” ఉద్యమాన్ని విజయవంతం చేద్దాం. మన ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగురుతూ ఉండాలి అది మన దేశంపై మన గర్వాన్ని తెలియజేసే సంకేతంగా ఉంటుందని చెప్పారు.

మన యువతే దేశ భవిష్యత్తు. యువత సన్మార్గంలో నడుచుకుంటూ, చెడు అలవాట్లు దూరంగా పెట్టుకుని తమ లక్ష్యాల వైపు క్రమంగా సాగాలి. క్రమశిక్షణతో, కష్టపడాలని, మంచితనంతో ముందుకు సాగితే అభివృద్ధి సాధ్యం అవుతుందని వివరించారు. దేశానికి ఉపయోగపడే మంచి పౌరులుగా ఎదగాలని మనం మారితే సమాజం మారుతుంది యువత మారితే దేశం మారుతుంది అని చెప్పారు. అంతకుముందు పరిసర ప్రాంతాల్లోనీ విద్యార్థులు తో కలసి సుమారు 3 కిలో మీటర్స్ వరకు పాద యాత్ర నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ జాయింట్ సీఈఓ పల్లవి విజయవంషీ ,బోర్డ్ సీనియర్ అధికారులు దేవేందర్,మహేందర్,ఉమాశంకర్, మరియు వివిధ విభాగాల కంటోన్మెంట్ అధికారులు మరియు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరశురామ్ ,మహంకాళి జిల్లా స్పోక్ పర్సన్ బి ఎన్ శ్రీనివాస్ ,బిజెపి వార్డ్ అధ్యక్షులు ప్రతీక్ జైన్ ,శ్రవణ్,అజయ్ గౌడ్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు కార్యకర్తలు పాల్గొనటం జరిగింది.

# ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవం









**హైదరాబాదు నవభూమి ప్రతినిధి, ఆగష్టు 12:** లొటస్ లాప్ పబ్లిక్ స్కూల్ 79వ స్వాతంత్ర్య దినోత్సవం 79 మీటర్ల జాతీయ జెండాతో, పర్యావరణ సంకల్పంతో జరుపుకుంది లొటస్ లాప్ పబ్లిక్ స్కూల్, దిల్సుఖ్నగర్ బ్రాంచ్ 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా, దేశభక్తితో, దిల్‌సుఖ్‌నగర్ పరిధిలో 79 మీటర్ల పొడవున్న జాతీయ పతాకాన్ని ఎగురవేసి జరుపుకుంది. 400 కన్నా ఎక్కువ మంది విద్యార్థులు పాల్గొని ఒకతట మైత్రి, జాతీయతని పంచుకున్నారు. పరిస్థితి, సమాజాన్ని పరిరక్షించడమే కాక, పర్యావరణాన్ని కాపాడటానికి విద్యార్థులు, తల్లిదండ్రులు కలిసి చేసిన సంకల్పం:

**నీటిని సేవ్ చేద్దాం ??**

**భూమిని కాపాడుదాం ??**

**పర్యావరణాన్ని రక్షించుదాం ??**

ఈ సంకల్పంలో భాగంగా ప్రతి ఇంటిలో కనీసం ఒక రేన్ వాటర్ హార్వెస్టింగ్ పిట్ నిర్మించాలని స్కూల్ జాగృతి ప్రచారం ప్రారంభించింది. ఇది నీటిని భూమిలోకి జారవేయడం ద్వారా భూగర్భ జలాలను పెంపొందించడమే లక్ష్యం. స్కూల్ ఆధ్వర్యంలో ఇంటింటి విచారణలు కూడా చేపట్టబడ్డాయి.

స్వాతంత్ర్య దినోత్సవం ముందు ప్రధాని మంత్రి శ్రీ నరేంద్ర మోడీ పిలుపుతో ఇంటి ఇంటికి తిరంగ్ జెండా ప్రచారం విజయవంతమైంది. ఈ కార్యక్రమానికి ప్రముఖ విద్యావేత్త, ట్రస్మా జాతీయ సలహాదారు, లొటస్ లాప్ పబ్లిక్ స్కూల్స్ చైర్మన్ లయన్ కొమటి రెడ్డి గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులకు జాతీయ భావోద్వేగాన్ని పెంపొందించేందుకు స్థానిక సినిమాటోగ్రాఫ్ థియేటర్‌లో దేశభక్తి చలనచిత్రం ప్రదర్శించబడింది. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ శ్రీమతి కొమటి రెడ్డి మంజులారాణి, కొమటి రెడ్డి అబిషేక్ రెడ్డి, ఉపాధ్యక్షురాలు శ్రీమతి మాధవి సాంగి, అధ్యాపకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ రోజు విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది అందరూ సహకరించి, మన దేశాన్ని మరింత శుభ్రంగా, పచ్చగా, బలంగా తీర్చిదిద్దాలని గట్టిగా సంకల్పించారు.